మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 164 | 12 మంగళవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు


## రైతులకు నానో యూరియాపై కంపెనీలు కూడా అవగాహన కల్పించాలి

- మే నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బంఫర్ స్టాక్
- రామగుండం ఎరువుల కర్మాగారం నుండి 90 శాతం సరఫరా చేయాలి
- ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు ఎరువుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు
- సేంద్రియ వ్యవసాయానికి కేంద్రం ప్రోత్సహకాలు అందించాలి.
- రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్ మార్గదర్శకంగా కేంద్రం సరికొత్త యాప్
- ఎరువుల కంపెనీల ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్ష



02

# రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

- అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మాటలెందుకు
- ప్రధాని పర్యటనపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే 11నేషనలిస్ట్ వాయిస్**

ప్రధానమంత్రి మోదీ తెలంగాణకు వచ్చి అభివృద్ధికి నిధులేమీ ఇవ్వకుండా పెట్రోల్, బంగారం, వంట నూనె వాడవద్దని చెప్పి వెళ్లారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. తెలంగాణకు ప్రధాని వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రజలు ఆశించారని, కానీ అభివృద్ధికి నిధులేమీ ప్రకటించకుండా పెట్రోల్, డీజిల్ వాడవద్దు.. బంగారం కొనవద్దు.. వంట నూనె వాడవద్దు అని చెప్పడం ప్రధాని హోదాకు తగదని అన్నారు. సోమవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. వేలాది కార్లతో రోడ్ షో చేసిన మోదీ ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి భయాందోళనలు కలిగించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ దర్యాప్తు చేయాలని భాజపా నేతలు గతంలో డిమాండ్ చేశారని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన 12 ఏళ్లలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు.

మిగతా 2 లో



## గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేయండి

- పోలవరం పెండింగ్ అంశాలను పరిష్కరించండి
- తొలిదశ నిర్మాణాలను పూర్తి చేయడానికి సహకరించండి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌ను కోరిన సిఎం చంద్రబాబు



02

## గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్



**హైదరాబాద్,మే 11నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ను లోక్ భవన్ లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కలిసారు. జూన్ 12 న పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులతో నిర్వహించే సభకు గవర్నర్ ను ఆహ్వానించారు.

మిగతా 2 లో

## మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టి

- హ్యామ్ రోడ్లపై నేడోరేపో సిఎంతో చర్చలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మే 11నేషనలిస్ట్ వాయిస్**



నాణ్యమైన మౌలిక వసతుల అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. మొత్తం 6,092 కిలోమీటర్ల పొడవుతో 34 ప్యాకేజీలుగా హ్యామ్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. హ్యామ్ తుది అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం లేదా బుధవారం కలిసి చర్చిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హ్యామ్ ప్రాజెక్ట్ పురోగతిపై సోమవారం సచివాలయంలో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు.

మిగతా 2 లో

# కులవివక్ష రూపు మాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు



**హైదరాబాద్,మే 11నేషనలిస్ట్ వాయిస్**

ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ కులానికొక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం వల్ల కుల వివక్ష పెరుగుతుందని మేం గ్రహించాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రభుత్వం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఎల్బీ స్టేడియం లో ఏర్పాటు చేసిన వేదికపై ఈ వారోత్సవాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఈ శాఖను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. విద్యావ్యవస్థలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైంది. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. అప్పటి నుంచి కొన్ని దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నాం.

మిగతా 2 లో

- కులానికో రెసిడెన్షియల్ పాఠశాల
- వీటితో సమాజంలో పెరుగుతున్న కులవివక్ష
- విద్యారంగ అభివృద్ధి కోసమే విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నా
- 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో విద్యా వారోత్సవాలు
- ఎల్బీ స్టేడియంలో ప్రారంభించిన సిఎం రేవంత్

## బెంగాల్ నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం

- సరిహద్దుల్లో కంచె ఏర్పాటుకు అంగీకారం
- ఉద్యోగుల పదవీవిరమణ వయసు పెంపు
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

02



## ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం

- మరచిపోలేని అనుభూతిని పొందాం
- ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ భావోద్వేగం

02

## కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం

కనీస వేతన సవరణపై సబ్‌కమిటీ భేటీలో భట్టి

**హైదరాబాద్,మే 11నేషనలిస్ట్ వాయిస్**

కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు, అధికారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. శాస్త్రీయంగా కనీస వేతనాల సవరణ చేపడతామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

- రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళతామని మోడీ అన్నారు
- రాష్ట్ర ప్రాజెక్టుకు అనుమతులను మాత్రమే కోరారం
- రాష్ట్రప్రయోజనాల కోసమే నా పోరాటం
- బిజెపిని ఓడించి సిఎం అయిన వ్యక్తిని నేతు
- బిజెపి అంటే..బ్రిటిష్ జనతా పార్టీ
- విభజించు పాలించడం బిజెపి రాజకీయం
- సర్ పేరుతో రాష్ట్రాల్లో చొరబడే యత్నం
- జెమిని సర్కస్‌లా బిజెపి ఎన్నికల విధానం
- మోడీ పాలనాను భవ రాహిత్యంతో దేశానికి నష్టం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి


**హైదరాబాద్, మే11నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమ న్వయం తప్పనిసరి అని తెలం గాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభి వృద్ధి దిశగా తీసు కెళ్లేం దుకు కేంద్ర సహ కారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విష యంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్‌ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.



హెచ్ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు.

# స్వామివారికి చందన అలంకరణ



**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న సుప్రసిద్ధ నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానము నందు వైశాఖ మాస సందర్భంగా సోమవారం నాడు స్వామివారికి చందన అలంకరణ గావించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రండి రండి విద్యార్థులారా ! బడి పిలుస్తోంది

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

ఉచిత విద్య, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం, సుశిక్షితులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేని విద్యా బోధన, విశాలమైన ప్లే గ్రౌండ్స్, తల్లికి వందనం- ఆనందం కలిగించే మన ప్రభుత్వ బడి పిలుస్తోంది రండి రండి విద్యార్థులారా అంటున్నారు మండలంలోని బడిబాట కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రభుత్వ ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయ బృందాలు. సోమవారం నాడు మండలంలోని కనుమూరు, ఆర్లపాడు, నెమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయ అధ్యాపక బృందాలు బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా సౌకర్యాలను వివరిస్తూ తమ పిల్లలను( విద్యార్థులను) ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రక్కన ప్రమాదకర గోతులు పట్టించుకోని అధికారులు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మే 11**

నల్గొండ జిల్లా చండూరు మండలం జోగిగూడం గ్రామం నుండి మర్రిగూడ మండలం కమ్మగూడెం వెళ్లే దారిలో జోగిగూడం ఊరి ప్రక్కన ఇష్టానుసారంగా మట్టి తోడుతూ లోతైన గోతులు తీస్తున్నారు.ఎవరికి వారే అన్నట్లు రోడ్డు పక్కన గోతులు తీయడం రోడ్డు వెంట వెళ్లే వారికి ప్రమాదకరంగా ఉన్నది.అయినా ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవడం వారి పనితనానికి నిదర్శనం అని చెప్పవచ్చు.వచ్చేది వర్షాకాలం వర్షాలకు గోతులు నిండి తెలియక అటువైపు పిల్లలు,పెద్దలు ఎవరైనా వెళితే ప్రమాదం పొంచి ఉన్నది ఇకనైనా అధికారులు ఇలాంటి గోతులపై దృష్టి పెట్టి అక్రమంగా గోతులు తీసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జోగిగూడెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.






# నూతన వధూవరులను ఆశీర్వదించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 11**

ఇల్లందు నియోజకవర్గశీ కామేపల్లి మండలం టేకులతండా వీరన్న కుమార్తె వివాహంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కామేపల్లి మండలఅధ్యక్షులు గింజల నర్సిరెడ్డి మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని రమేష్ మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య పండింతాపురం సర్పంచ్ అనురాధ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు పండితాపురం గ్రామ అధ్యక్షులు శబరి టేకుల దండ సర్పంచ్ రెడ్డి తదితరులు పాల్గొని వదు వరులను ఆశీర్వదించడం జరిగినది



# కులవివక్ష రూపు మాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

మొదటిపేజీ తరువాయి

పేద బడుగు బలహీన వర్గాలకు సైతం నాణ్యమైన విద్యను అందించడం మా ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుంది. మేం అధికారంలోకి రాగానే 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు అందించాం. వివాదాలకు తావులేకుండా 36వేల మంది టీచర్లను బదిలీ చేశాం అని వివరించారు. రాష్ట్రంలోని 27వేల పాఠశాలల్లో 19లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్రంలో విద్యార్థి, టీచర్ నిష్పత్తి 17:1గా ఉంది. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను మనం అధిగమించాలి. ఫలితాల్లో ప్రైవేటుతో పోలిస్తే ఎందుకు వెనకబడి ఉన్నామో ఆలోచించాలి. కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యాశాఖకు నిధులు 15 శాతానికి పెంచుతాం. విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించాం. అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి.. ఉత్తమ విద్యా విధానాలను తెలంగాణలో అమలు చేస్తాం అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహారం పెట్టనున్నాం. మధ్యాహ్న భోజనంతోపాటు బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టాలని నిర్ణయించాం. ఈ పథకాన్ని కొన్ని పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాం. విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నాం. టెన్ ప్లస్ టూ విధానం లేకపోవడం వల్లే పది తర్వాత డ్రాప్ అవుట్లు పెరుగుతున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా రూ. 1,011 కోట్లతో క్యూర్ ప్రాంతంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. విద్యాశాఖ స్టాల్స్ ను సందర్శించిన సీఎం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. 'తెలంగాణ సమాజం బలోపేతం కావాలంటే విద్య, వైద్యం అందరికీ సమానంగా అందాలి. అందుకే విద్యాశాఖను వేరే ఎవరికీ ఇవ్వకుండా నేనే నా దగ్గర పెట్టుకున్నాను. సమీక్షల సమయంలో నన్ను సీఎంగా కాకుండా విద్యాశాఖ మంత్రిగా చూడండి. తండాలు, గూడాలు, మారుమూల గ్రామాల్లోని పేద బిడ్డలకు అత్యుత్తమ సాంకేతిక విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని ఆయన స్పష్టం చేశారు. అవుటర్ రింగ్ లోపల ఉన్న విద్యా సంస్థల అభివృద్ధి కోసం రూ. 1,700 కోట్లతో ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ విద్యపై తమకున్న చిత్తశుద్ధిని చాటుతూ, కేవలం 60 రోజుల్లోనే 11,000 ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. దాదాపు 22 వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు, ఎంతో క్లిష్టమైన 36 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలను ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఈ విజయాలను నీతి ఆయోగ్ సైతం అభినందించిందని ఆయన గర్వంగా ప్రకటించారు. రాష్ట్రంలో 12 వేల ప్రైవేట్ స్కూళ్లలో 38 లక్షల మంది ఉంటే, 27 వేల ప్రభుత్వ స్కూళ్లలో 19 లక్షల మంది చదువుకుంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఉన్న గొప్పతనం ఏమిటి? ప్రభుత్వ స్కూళ్లలో లోపం ఏమిటి? అని ప్రశ్నించుకోవాలి. అందుకే మేము ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను ప్రవేశపెడుతున్నాం' అని ముఖ్యమంత్రి ప్రకటించారు. బ్జడెట్‌లో విద్యకు కేటాయించిన 8 శాతం నిధులను క్రమంగా 15 శాతానికి పెంచుతామన్నారు. 100 నియోజకవర్గాల్లో రూ. 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని, ఇక్కడ చదువుకున్న పేద బిడ్డలు గర్వంగా తమ పాఠశాల పేరు చెప్పుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమం కోసం కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంచినట్లు సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాలు, రాగిజావతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తామని, కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని చెప్పారు. అలాగే రూ. 1,000 కోట్లతో ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని, ఈ వస్తువుల నాణ్యతను తానే స్వయంగా పరిశీలించానని పేర్కొన్నారు. 'విద్యార్థులకు నాణ్యత లేని వస్తువులను సరఫరా చేసే కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాదు.. వారిని బొక్కలో తోయించే బాధ్యత నాది అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచుతూ, వారికి ఒకటో తారీఖునే జీతాలు అందజేస్తున్నామని సీఎం చెప్పారు. 'టీచర్లకు ఇది కేవలం ఉద్యోగం కాదు.. అదొక బాధ్యత. 19 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. పేద తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడాలంటే టీచర్లు ఒక గంట అదనంగా పనిచేయాలి' అని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు అనాథ శరణాలయాలు కావని, అవి అభివృద్ధి వేదికలని చాటిచెప్పేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టి

హ్యామ్ ప్రాజెక్ట్ టెండర్ పక్రియపై అధికారులను ఆరా తీశారు. దేశవ్యాప్తంగా ఎన్‌హెచ్ఏఐ, ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న హ్యామ్ మోడల్ వివరాలు మంత్రికి వివరించారు అధికారులు. బిటుమెన్ ధర మెట్రిక్ టన్నుకు రూ.44 వేల నుంచి రూ.89 వేలకు పెరిగిందని తెలిపారు. బిటుమెన్ ధరల్లో దాదాపు వందశాతం పెరుగుదల నమోదైందని అధికారులు వివరించారు. జీఎస్టీ అదనపు భారం, ఇతర మెయింటెనెన్స్, పశ్చిమాసియ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ధరలు పెరగడానికి కూడా ఓ కారణమని అధికారులు పేర్కొన్నారు. గుజరాత్‌లో 66శాతం, మహారాష్ట్రలో 47శాతం ధరలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ధరలు తక్కువగా ఉన్నాయని వెల్లడించారు. ÷ఔ.4 నుంచి రూ.5 లక్షల కోట్లతో దేశంలో 374కు పైగా హ్యామ్ ప్రాజెక్టులు కొనసాగు తున్నాయని మంత్రి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు ఎరువుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

**హైదరాబాద్,మే 11నేషనలిస్ట్ వాయిస్**

జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో వరి నాట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున, మే నెలాఖరు నాటికి కనీసం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన యూరియాను అత్యవసరంగా రాష్ట్రానికి తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా సరఫరా, నిల్వలు మరియు నానో యూరియా వినియోగంపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత / జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సచివాలయంలో ఎరువుల కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో 1.46 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్‌తో పాటు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ మరియు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# బెంగాల్‌నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం

**కోల్‌కతా,మే 11నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటైన నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణం కోసం బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయిస్తూ తొలి మంత్రివర్గ సమావేశంలోనే నిర్ణయం తీసుకుంది. దీనిపై ముఖ్యమంత్రి సువేందు అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే బంగ్లాదేశ్ వెంబడి ఉన్న సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి బీఎస్ఎఫ్‌కు భూమిని బదిలీ చేశామన్నారు. మరో 45రోజుల్లో ఈ పక్రియ పూర్తవుతుందన్నారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆయుష్మాన్ భారత్' పథకంతో పాటు ఇతర పథకాలనూ రాష్ట్రంలో అమలు చేయనున్నట్లు ప్రకటించారు.బెంగాల్లో తాము అమలు చేయనున్న అనేక సంక్షేమ పథకాలను సువేందు అధికారి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం వెల్లడించింది. అందులో జూన్ 1నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ల్పించనున్నట్లు ప్రకటించింది. దీనివల్ల ప్రజా రవాణాపై ఆధారపడే లక్షలాదిమంది మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ప్రయోజనం పొందుతారని అధికారులు పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన పరికపల్లి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 11**




విదేశాల పర్యటన విజయవంతంగా ముగించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

ఆర్ఆర్ఆర్ నిధులు, మెట్రో నిధులు, రేడియల్ రోడ్లు, గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు సహా రాష్ట్రానికి కావాల్సిన అభివృద్ధి అంశాలపై తెలంగాణలోని 8 మంది భాజపా ఎంపీలు.. ఒక్క వినతిపత్రమైనా ఇచ్చారా? అని మంత్రి నిలదీశారు. బీసీ హక్కులు, దేవాలయాల అభివృద్ధి, క్యూర్ ఏరియా అభివృద్ధి వంటి కీలక అంశాలపై తెలంగాణ భాజపా నేతలు మాట్లాడటం లేదని మంత్రి విమర్శించారు. రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణలో కులగణన నిర్వహించామని, జనగణనలో బీసీ కులాల వివరాలు చేర్చాలని కేంద్రాన్ని కోరినా మోదీ సర్కార్ స్పందించడం లేదని మంత్రి పొన్నం ఆరోపించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ నెరవేర్చలేదని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిపై వచ్చిన ఆరోపణల విషయంలో కేంద్ర మంత్రి హోదా ఉపయోగించి విచారణ అడ్డుకోవద్దన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలని, దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్

విద్యార్థులు పొగాకు, మద్యం ,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, బాధ్యతగల పౌరులుగా ప్రవర్తించాలని సభలో సామూహిక ప్రతిజ్ఞ చేయించనున్న ప్రభుత్వం. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గతంలో సూచించిన గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా. గవర్నర్ సూచన ను గౌరవిస్తు విద్యార్థులతో భారీ సభ ఏర్పాటు చేసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించనున్నట్లు ప్రభుత్వం నిర్నయించింది. ఈ కార్యక్రమానికి గవర్నర్‌ను సిఎం ఆహ్వానించేందుకు కలిసారు.

మొదటిపేజీ తరువాయి

# గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేయండి

**న్యూఢిల్లీ,మే11నేషనలిస్ట్ వాయిస్**

పోలవరం ప్రాజెక్టులో కీలకమైన అంశాలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. 2027 గోదావరి పుష్కరాల్లోపు ప్రతిష్ఠాత్మక పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీలో పర్యటించారు. పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అలాగే, పలువురు కేంద్రమంత్రులను కలిసి ఏపీకి సంబంధించిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చర్చించారు. ఈ క్రమంలోనే సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే తాను స్వయంగా ఐదుసార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించి నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 2026 ఏప్రిల్ 2వ తేదీ నాటికి కొత్త డయాఫ్రామ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని, గ్యాప్ 1, గ్యాప్ 2లలో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగు తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం

**అమరావతి,మే11నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా స్పందించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ప్రధాని పర్యటనను ప్రత్యేకమైన సందర్భంగా వారు అభివర్ణించారు. ప్రధాని మోదీకి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తమ కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేని, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం ఇదని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ రోజు తమ నివాసంలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు లభించిన గొప్ప గౌరవం, సంతోషమని చెప్పుకొచ్చారు. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని తమతో గడిపిన ఈ సందర్భం తమ అందరికీ ఎంతో ప్రత్యేకమని వ్యాఖ్యానించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో మోదీ అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు చెప్పారు. హైదరాబాద్‌లోని తమ ఇంటికి ప్రధాని మోదీని స్వాగతించడం గొప్ప విశేషమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. మోదీ తమ కుటుంబానికి అందించిన ఆప్యాయత, ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబంలోని మూడు తరాలు ప్రధానితో కలిసి ఉండటం ముఖ్యంగా గుర్తుండి పోయే మధుర జ్ఞాపకమని చెప్పుకొచ్చారు. మోదీ.. తన కుమారుడు నారా దేవన్ష్‌ను ఆశీర్వదించడం నిజంగా గొప్ప అదృష్టమని తెలిపారు. ఎప్పటిలాగే, తాను దేశంపై ఆయన అచంచలమైన నిబద్ధతతో ప్రేరణ పొందానని అన్నారు. ప్రజల సేవలో మరింత కష్టపడి తాను పనిచేయడానికి మోదీ నుంచి స్ఫూర్తి పొందానని తెలిపారు. ఇలాంటి క్షణాలు జీవితాంతం ఎంతో గుర్తుండి పోతాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.


మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284



# పోస్టల్ ఇన్సూరెన్స్‌తో ఆపన్నహస్తం: బాధితుడికి రూ. 41,900 అందజేత

**ఏర్గట్ల మే 11 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి )**

ఏర్గట్ల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్టల్ బ్యాంక్ ఇన్సూరెన్స్ పథకాలు సామాన్యులకు కొండంత అండగా నిలుస్తున్నాయని పోస్టల్ బ్యాంక్ ప్రతినిధి ద్యావతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తాళ్ల రాంపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాద బాధితుడికి బీమా మొత్తాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన దండుగుల నర్సయ్య గతంలో ద్యావతి శ్రీనివాస్ సూచన మేరకు పోస్టల్ బ్యాంక్‌లో కేవలం రూ. 749లతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఇటీవల నర్సయ్య రోడ్డు ప్రమాదానికి గురై గాయపడగా , విషయం తెలుసుకున్న ద్యావతి శ్రీనివాస్ వెంటనే స్పందించి క్లెయిమ్ ప్రక్రియను పూర్తి చేయించారు. దీంతో వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 41,900 నగదును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ద్యావతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తక్కువ ప్రీమియంతో కూడిన ఇలాంటి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందడం పట్ల బాధితుడు నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు.



# జూబ్లీనగర్ వద్ద ఘోర ప్రమాదం యువకుడి దుర్మరణం

## - కన్నీరుమున్నీరవుతున్న మర్లపాలెం గ్రామస్థులు.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**లింగపాలెం,మే 11:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా లింగపాలెం మండల పరిధిలోని జూబ్లీనగర్ సమీపంలో సోమవారం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఈ ప్రమాదంలో చాట్రాయి మండలం మర్లపాలెం గ్రామానికి చెందిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. మర్లపాలెం గ్రామానికి చెందిన పర్వతనేని కృష్ణయ్య కుమారుడు తన ద్విచక్ర వాహనంపై జూబ్లీనగర్ సమీపంలో వెళ్తుండగా ప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు, అటుగా వెళ్తున్న వాహనదారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, తీవ్ర గాయాలు కావడంతో ఆ యువకుడు అప్పటికే ప్రాణాలు విడిచినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చేతికి వచ్చిన కొడుకు కళ్ల ముందే విగతజీవిగా పడి ఉండటంతో మృతుని తండ్రి కృష్ణయ్య, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మర్లపాలెం గ్రామంలో ఈ వార్త తెలియగానే విషాద ఛాయలు అలుముకున్నాయి. క్రమశిక్షణ గల యువకుడిగా పేరున్న ఆ యువకుడు ఇలా అకాల మరణం చెందడం పట్ల గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే ధర్మాజీగూడెం ఎస్ఐ కె. వెంకన్న తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం ఎలా జరిగింది? మరేదైనా వాహనం ఢీకొట్టిందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

"ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసామని అలాగే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించం అని ప్రమాదానికి గల పూర్తి కారణాలు విచారణలో తెలుస్తాయి."అంటూ ధర్మాజీగూడెం కె. వెంకన్న, ఎస్ఐ తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించండి ఉపాధ్యాయుల విన్నపం...

**ఏర్గట్ల, మే 11, నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల, (తొర్తి) : గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల మనుగడను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులు మరియు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మండలంలోని తొర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో వీడీసీ ఆధ్వర్యంలో గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు దశరథ్, అరవింద్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతుండటంతో, ప్రభుత్వ బడి మూతపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాల (ఇంగ్లీష్ మీడియం)లో 43 మంది, ఉన్నత పాఠశాలలో 31 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని తెలిపారు. తక్కువ మంది విద్యార్థులు ఉన్నప్పటికీ, ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఎనిమిది మంది విద్యార్థులు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమని వారు గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన బోధన అందిస్తామని, తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్చి తమకు ఒక అవకాశం ఇవ్వాలని గ్రామస్థులను కోరారు. కాగా, విద్యార్థులను ప్రోత్సహించేందుకు మరియు ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడేందుకు ఉపాధ్యాయుడు అరవింద్ తన సొంత నిధులు రూ. 30,000 ఖర్చు చేసి విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఉపాధ్యాయుడి చొరవను, అంకితభావాన్ని గ్రామస్థులు ఈ సందర్భంగా అభినందించారు.



# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

## - ప్రజావాణికి 126 అర్జీలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 11 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమంలో పెండింగ్ అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, జిల్లా అధికారుల తో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భం గా రెవెన్యూ, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఎక్సైజ్, ఇతర శాఖలకు సంబంధించి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు 126 అర్జీలను అందజేశారు. అర్జీలను కలెక్టర్ స్వీకరించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారంపై ధర్మసాగర్, శాయంపేట, ఐనవోలు మండలాల తహసిల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అందించే వివిధ రకాల సేవల గురించిన పోర్టల్ గురించిన వివరాలను చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజారెడ్డి అధికారులకు వివరించారు. ఈ సందర్భం గా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పాత పోర్టల్ లో నమోదు చేశారని, వాటిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కార చర్యలు



తీసుకోవాలన్నారు. ప్రజా వాణి కార్యక్రమంలో వస్తున్న దరఖాస్తులను నూతన ప్రజావాణి పోర్టల్ లో నమోదవుతున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రజా వాణి పోర్టల్ సంబంధించిన వివిధ అంశాలను జిల్లా కలెక్టర్ సమక్షంలో అధికారులకు ఈడియం శ్రీధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శేషాద్రి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# జన గణన సిబ్బందికి సహకరించండి: సర్పంచ్ పావని...

**ఏర్గట్ల, మే 11, నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఎర్గట్ల: మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామంలో సెన్సస్ 2026-27 జన గణన కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ బెజ్జరాపు పావని - భానుచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివరాల నమోదు కోసం వచ్చే జన గణన సిబ్బందికి గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించి, ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 11 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభోత్సవం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారం ఈ వేసవి సెలవుల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఎడ్యుకేషన్ వారం 11-5-26 నుండి 17-5-26 వరకు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా ప్రతీ రోజూ ఒక వైవిధ్యమైన కార్యక్రమం చేపడుతున్నామని , ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు అనేక విషయాలు తెలుసుకోవడమే కాకుండా వివిధ రకాలుగా ప్రయోజనాలు పొందుతారని తెలిపారు. ప్రభుత్వ




యొక్క ఈ ఉద్దేశ్యాన్ని అందరం కష్టపడి సాధించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కాగజ్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి షాహిన్ సుల్తానా మాట్లాడుతూ కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం మరియు దాని ద్వారా విద్యార్థులు అనేక విషయాలు తెలుసుకోవడమే కాకుండా వివిధ ప్రయోజనాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారం కలశాల లో ప్రతీ రోజు అనగా ఈ నెల 17 వరకు వివిధ రకాలైన కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారం రోజులలో నిర్వహించబడే కార్యక్రమాల యొక్క బ్రోచర్ ను ముఖ్య అతిథి మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీమత్ షా హెన్ సుల్తానా మరియు కలశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మరియు స్టాఫ్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ శ్రీ దుర్గం జనార్దన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీమతి శారద, ముంజం రాజేశ్వర్, ఎన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ తూడూరు దత్తాత్రేయ టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో విజయాలు సాధించాలి

## సింగరేణి ఏరియా జిఎం శాలెం రాజు





**భద్రాద్రి కొత్తగూడెం, మే 11(నేషనలిస్ట్ వాయిస్):**

చదువుల్లో రాణిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పరీక్షల సమయంలో విజయాలు సాధించాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజు అన్నారు. రుద్రంపూర్ సింగరేణి సిఈఆర్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన స్టడీ రూమ్‌లో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం జీఎం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అభ్యర్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ పట్టుదల నిరంతర శ్రమతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ యువత అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు అవసరమైన అధ్యయన వాతావరణాన్ని కల్పించేందుకు ఇటువంటి స్టడీ రూమ్‌లు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల అభివృద్ధి కోసం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజు తీసుకున్న ప్రత్యేక చొరవను యూనియన్ నాయకులు కొనియాడారు. అభ్యర్థులకు అవసరమైన అధ్యయన వాతావరణం కల్పిస్తూ వారి భవిష్యత్తు పురోగతికి సింగరేణి యాజమాన్యం అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెం రాజుతో పాటు ఎస్ఓ టు జీఎం కోటి రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ తిరుపతి, (ఏఐటీయూసీ)బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి సాగర్, అధికారులు అభ్యర్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

### విద్యార్థులకు నాణ్యమైన విద్య మౌలిక వసతుల కల్పనే ప్రాధాన్యం

### విద్యా ప్రమాణాల మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాలి

### కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుంది

### శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం,మే11(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గంలోనే ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత చదువులను చేరువ చేయడంలో ప్రభుత్వ కళాశాలల పాత్ర కీలకమని విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో అకడమిక్ ప్రణాళికలు విద్యార్థుల హాజరు శాతం ల్యాబ్ లైబ్రరీ వసతులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అధ్యాపకులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా నిలవాలని కోరారు. కళాశాల భవన మరమ్మతులు అదనపు గదుల సిబ్బంది కొరత విద్యా పరికరాలు వంటి అంశాలను తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన విద్యా బోధనతో కళాశాల ప్రతిష్టను పెంచాలని ఆయన సిబ్బందికి సూచించారు.



# పంటల కొనుగోలులో అవినీతి అక్రమాలను అరికట్టాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు-పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా






**భద్రాద్రి, కొత్తగూడెం, మే 11(నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలో దాన్యం మొక్కజొన్న పంటల కొనుగోలులో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

సోమవారం జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలులో అధికారులు రైస్ మిల్లర్స్ ఏకమై రైతులకి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఆరు గాలం కష్టపడి పంటలు పండించి అమ్మే సమయంలో ప్రభుత్వం ఆరు రకాల టెస్ట్ లు నిర్వహించి వాటిలో పాస్ అయితే అప్పుడు కొనుగోలు చేస్తున్నారని దానివల్ల రైతులు ధాన్యం ప్రభుత్వం కొనలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఒక్క సుజాతనగర్ లోనే 12 టన్నుల ధాన్యం అమ్మకానికి రైతులు తీసుకొస్తే కేవలం 360 టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు. లేకుంటే తరుగుల పేరుతో ఐదు నుంచి పది కిలోలు ధాన్యం అదనంగా ఇస్తే కొంటామనీ రైస్ మిల్లు యజమానులు బాహటంగా చెబుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులు దిక్కులేని స్థితిలో ప్రైవేటు వ్యక్తులకు తక్కువ రేట్ కి అమ్ముకోవడం లేదంటే ఐదు నుంచి పది కేజీలు తరుగుతో రైస్ మిల్లుకు అమ్ముకోవడం జరుగుతుందని దీనికి కారణం ప్రభుత్వ అధికారులేనని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మొక్కజొన్న జిల్లాలో ఎకరానికి 40 నుంచి 50 దిగుబడి అవుతుంటే కేవలం ఎకరానికి 26 క్వింటాళు మాత్రమే కొనుగోలు చేస్తామని కండిషన్ పెట్టడం సరైనది కాదని ఆయన అన్నారు. 24 వేల రూపాయలు క్వింటాకు మద్దతు ధర ప్రభుత్వం పేర్కొంటే కేవలం 1700 మాత్రమే చెల్లిస్తున్నారని ఇది రైతులని మోసం చేయడం తప్ప మరోటి కాదని అన్నారు. జిల్లాలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందని అధికారులు యొక్క కాలసత్వం వలన ప్రవేటు దళారులు విచ్చలవిడిగా రాజ్యం వెళుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించటం లేదన్నారు. ఒకవైపు ధాన్యం మొక్కజొన్న కొనుగోలు జరుగుతున్న అక్రమాలను పట్టించుకోకపోగా ఈ జిల్లా ప్రాజెక్టుల పట్ల మంత్రులు ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టుకి కేటాయించాల్సిన 8000 కోట్లు జిల్లా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ కి కేటాయించాల్సిన 5000 కోట్లు తక్షణమే కేటాయించి పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వలస ఆదివాసీల గ్రామాల్లో కనీస సౌకర్యాల కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. పట్టాలకి వారికి హక్కు కల్పించాలని అదేవిధంగా క్యాస్ట్ సర్టిఫికెట్స్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు, వీర్ల రమేష్, మొరంపుడి శ్రీనివాసరావు, వాంకుడోత్ కోబాల్, భూక్యా రమేష్, తులసి రామ్, దొడ్డ లక్ష్మీనారాయణ, నాగకృష్ణ, కాట్రాళ్ల తిరుపతిరావు, బొల్లి సత్యనారాయణ, కే.సత్య, వి.వాణి, నాగకృష్ణ, మాధవి, వినోద, సమ్మిరెడ్డి, భద్రయ్య, దేవా, ఉమేష్, సురేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తోవ్వకాలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**మెదక్ తూప్రాన్ మే 11 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి :బి**

మెదక్ జిల్ల తూప్రాన్ పోలీస్ స్టేషన్నాగులపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తుల ఫిర్యాదు మేరకు, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (రాజు) శ్రీమతి ఎన్. అనురాధ తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు.ఆ ఫిర్యాదులో నాగులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి నాగులపల్లి గ్రామ పరిధిలో ఉన్న పటేల్ కుంట నుండి అక్రమంగా మట్టిని తవ్వి తరలించినట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారుల పరిశీలనలో కుంటలో భారీగా మరియు లోతుగా మట్టి తవ్వడం వల్ల కుంట బలహీనపడే ప్రమాదం ఉందని, వర్షాకాలంలో నీరు నిండినప్పుడు జలస్రావం జరిగి ప్రజలు, పశువులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వెల్లడించారు.ఈ మేరకు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీమతి ఎన్. అనురాధ గారి ఫిర్యాదు ఆధారంగా తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేశారు.



# పటేల్ కుంటలో అక్రమ మట్టి తవ్వకం - కేసు నమోదు

**తూప్రాన్, మే 11. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ మండలంలోని నాగులపల్లి గ్రామ పరిధిలో ఉన్న పటేల్ కుంటలో అక్రమంగా మట్టి తవ్వకం జరిపిన ఘటనపై తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీమతి ఎన్. అనురాధ తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో నాగులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి కుంట నుండి అనుమతులు లేకుండా భారీగా మట్టిని తవ్వి తరలించినట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారుల పరిశీలనలో కుంటలో లోతుగా మట్టి తవ్వడం వల్ల కుంట బలహీనపడే ప్రమాదం ఉందని గుర్తించారు. రానున్న వర్షాకాలంలో కుంట నీటితో నిండిన సమయంలో జలస్రావం జరిగే అవకాశముండటంతో గ్రామ ప్రజలు, పశు వులకు ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు. అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం

**తూప్రాన్, మే,11. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ మరియు పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పీస్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి తూప్రాన్ డీఎస్పీ గారు, తూప్రాన్ సీఐ గారు హాజరై ముస్లిం మత పెద్దలు, హిందూ మత పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బక్రీద్ పండుగను పరస్పర సహకారం, సోదరభావంతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఎటువంటి అపోహలు, వివాదాలకు తావివ్వకుండా సామాజిక సౌహార్దాన్ని కాపాడాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న మత పెద్దలు మరియు ప్రముఖులు పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.




# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ మే 11 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి :**

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలలనుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ రోజు మొత్తం 67దరఖాస్తుల స్వీకరించారు అందులో భూ భారతి 17 ,పెన్షన్ 10, హౌసింగ్ 6,ఇతర 36 మొత్తం 67 వచ్చిన దరఖాస్తు పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ శ్రీనివాసరావు, డి ఆర్ ఓ అంబదాసు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండల తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి: డాక్టర్ మనోజ్

**అన్నపురెడ్డిపల్లి , మే 11, నేషనలిస్ట్ వాయిస్.**



ప్రస్తుతం రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మనోజ్ సూచించారు. వడదెబ్బ ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన పేర్కొన్నారు.వడదెబ్బ లక్షణాలుగా తీవ్రమైన తలనొప్పి, కళ్ళు తిరగడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, చెమట పట్టకపోవడం, చర్మం ఎర్రబడటం, వాంతులు, కండరాల బలహీనత వంటి సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. తీవ్ర స్థితిలో స్పృహ కోల్పోయే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు దాహం వేయకపోయినా తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగకుండా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ లేదా తలకు రుమాలు ధరించాలని తెలిపారు. వదులుగా ఉండే నూలు దుస్తులు ధరించడం ద్వారా శరీరం చల్లగా ఉండేందుకు సహాయపడుతుందని చెప్పారు. నూనె పదార్థాలు, మసాలా ఆహారం తగ్గించి పండ్లు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఎండ తీవ్రతకు త్వరగా ప్రభావితమవుతారని, వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న చల్లని ప్రదేశానికి తరలించి, తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలని తెలిపారు. బాధితుడు స్పృహలో ఉంటే నీరు లేదా ఓఆర్ఎస్ తాగించాలని, పరిస్థితి విషమించకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. "ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య సూత్రాలు పాటిస్తే వడదెబ్బ నుంచి రక్షించుకోవచ్చు. ఎర్రగుంట పీహెచ్‌సీలో వడదెబ్బ బాధితులకు అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి" అని డాక్టర్ మనోజ్ తెలిపారు.

# అవినీతి ఆరోపణలపై విచారణ కోరుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు

## చోరీ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టాలని వార్డ్ సభ్యుల డిమాండ్

**దమ్మపేట, మే 11, నేషనలిస్ట్ వాయిస్.**

దమ్మపేట గ్రామ పంచాయతీలో ఇటీవల చోటుచేసుకుంటున్న అవినీతి ఆరోపణలు, అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన చోరీ ఘటనపై సమగ్ర స్థాయిలో విచారణ జరిపించాలని కోరుతూ గ్రామ వార్డ్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలో జరుగుతున్న అనుమానాస్పద వ్యవహారాలు ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా కార్యాలయంలో జరిగిన చోరీ ఘటన వెనుక ఉన్న అసలు నిజాలను వెలికితీయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ పరిపాలనలో పారదర్శకత నెలకొల్పడంతో పాటు ప్రజా ధనానికి సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను గ్రామ ప్రజలకు వెల్లడించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధి నిధులు, పరిపాలనా వ్యవహారాల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా వాటిని ఉపేక్షించరాదని, సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు వార్డ్ సభ్యులు వెల్లడించారు.ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం స్పందించి నిష్పక్షపాత విచారణ చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.





# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో విద్యా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మారేడ్ పల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యా వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్పోరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే వివరించారు. నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను ఆయన పంచుకున్నారు. ఈ కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ కళాశాల అధ్యాపకులకు చెప్పారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఇతర అధ్యాపకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి-జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం, మే11(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజల నుండి వినతులు ఫిర్యాదులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్ తో కలసి స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలోని పలు మండలాలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వినతి పత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం జాప్యం చోటుచేసుకోకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. సమస్యల వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధి కారులకు సూచించారు. ప్రజా సేవలో పారదర్శకత బాధ్యతాయుత ధోరణితో పనిచేయాలని తెలిపారు. ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని పేర్కొ న్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన రైతులు ఆర్‌వోఎఫ్ఆర్ వ్యవసాయ భూముల్లో ఆయిల్ పామ్ మొక్కలకు నీరు అందించేందుకు విద్యుత్ సదుపాయం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఫారెస్ట్ శాఖ అనుమతులు మంజూరు చేయక పోవడంతో కరెంట్ లైన్ వేయలేకపోతున్నామని దీంతో ఆయిల్ పామ్ మొక్కలు ఎండిపోతున్నాయని తెలిపారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు. చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీకి చెందిన షేక్ పర్వీన్ నివసిస్తున్న ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని ఇందిరమ్మ ఇల్లు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ జాబితాలో పేరు లేదని తెలిపారు. ఇద్దరు చిన్న పిల్లలతో దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నానని పేర్కొంటూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ చర్యల నిమిత్తం చుంచుపల్లి ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం గణేష్‌బస్తీ 54వ డివిజన్‌కు చెందిన ఎండీ గౌస్య తమ ఇంటి ముందు ఉన్న వేప చెట్టు కూలిపోవడంతో విద్యుత్ స్తంభం పడిపోయిందని ఇంటిలో షాక్ వస్తోందని తెలిపారు. వర్షాకాలంలో ఇంట్లో నీరు కారడం వల్ల షార్ట్‌సర్క్యూట్ ప్రమాదం ఉందని పేర్కొంటూ సమస్య పరిష్కరించాలని కోరగా దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా జంతువులను తరలిస్తే

# కఠిన చర్యలు తీసుకుంటాం

## ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం,మే11(నేషనలిస్ట్ వాయిస్):**

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో భాగంగా అక్రమంగా జంతువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టడానికి పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా తనిఖీలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు తదితర విషయాలపై అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు 02 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, 03అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి మొత్తం 05 చెక్‌పోస్టుల వద్ద 24/7 నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని వ్యక్తిగత దాడులు గుంపులుగా దాడులు చేయడం కూడా శిక్షార్హమైన నేరాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని మత పెద్దలు యువతకు శాంతి సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి వాటిలో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన



చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ప్రతీ పండుగ సందర్భంగా ప్రజలు పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆత్మ రక్షణకు కరాటే దోహదం..

## ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి.

## .క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే దొరకడం అదృష్టం..సినీ నటుడు సుమన్..

**(సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 11)**

పటాన్చెరులో అట్టహాసంగా ముగిసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 10వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు..విజేతలకు సినీ నటుడు సుమన్ తో కలిసి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్చెరు ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థినిలు, మహిళలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని.. దీని ద్వారా మానసిక ప్రశాంతత.. శారీరక ధారుఢ్యత లభిస్తుందని సినీ నటుడు సుమన్ అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని భారతరత్న పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సౌజన్యంతో.. లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక పదవ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హీరో సుమన్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి.. నిరంతరం క్రీడల అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దొరకడం పటాన్చెరు




నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు. గత పది సంవత్సరాలుగా జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు సహకారం అందించడం పట్ల అభినందనలు తెలిపారు. తాను విద్యార్థి దశ నుండి మార్షల్ ఆర్ట్స్ ని నేర్చుకోవడం ప్రారంభించామని.. 50 సంవత్సరాలు గడిచిన ఇంకా ఆసక్తి తగ్గలేదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు పటాన్చెరు కేంద్రంగా నిలవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, షకీల్, రామ్మోహన్, వినోద్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

## పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం, మే11(నేషనలిస్ట్ వాయిస్):**

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమవారం వనమా కాలనీ, తెలంగాణ నగర్, వికలాంగుల కాలనీ, జయమ్మ కాలనీల్లోని ఇండ్లలో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 300లకు పైగా ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు, నంబర్ ప్లేట్స్ లేని 72 ద్విచక్ర వాహనాలను, 04 ఆటోలను సీజ్ చేయడం జరిగిందన్నారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, కోడిపందాలు, బెట్టింగ్ గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు. తమ కాలనీల్లోకి కొత్తగా ఎవరైనా వ్యక్తులు అద్దెకు వస్తే ఇంటి యజమానులు వారి ఆధార్ కార్డు, చిరు నామాలను సేకరించి పెట్టుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో



ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఇన్స్పెక్టర్ సతీష్, పాల్వంచ టౌన్ ఎస్సైలు నాగరాజు, జీవన్, కళ్యాణి, రూరల్ ఎస్సై సురేష్, ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్, బూర్గంపాడు ఎస్సై ప్రసాద్, స్టేషన్ల సిబ్బంది పాటు స్పెషల్ పార్టీ సిబ్బంది

# చిన్న పత్రికల సంక్షేమానికి అండగా ఉంటాం

### -అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం-సీప సర్టిఫికెట్ సమస్య పరిష్కారానికి కృషి

### -మంత్రి, కమిషనర్ లతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లాం- విరాహత్ అలీ

**హైదరాబాద్, మే ,11. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

చిన్న, మధ్య తరహా పత్రికలు, మ్యాగజైన్స్ ఎడిటర్ల సంక్షేమం కోసం తమ యూనియన్ తల్లిలా అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ పేర్కొన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీలకు చిన్న, మధ్య తరహా పత్రికల నుంచి సభ్యులుగా నియమితులైన వారిని తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు యూసుఫ్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విరాహత్ అలీ మాట్లాడుతూ చిన్న పత్రికల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. చిన్న మధ్య తరహా ప్రతికల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ముకుంద్ రెడ్డిలతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. అక్రిడిటేషన్ల జారీలో ఇబ్బందిగా మారిన సీఏ సర్టిఫికెట్ నిబంధనపై సమాచార శాఖ కమిషనర్ తో చర్చించామని, త్వరలోనే ఈ సమస్య తొలిగిపోతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్, ప్రతినెలా జారీ చేసే ప్రకటనల విషయం లో సమాచార శాఖ మంత్రి, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేద్దామని విరాహత్ అలీ అన్నారు. కమిటీ సభ్యులుగా ఎంపికైన వారు క్షేత్రస్థాయిలో పోరాడి అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని సూచించారు. పత్రికల ప్రకటనల పెండింగ్ బిల్లులు త్వరగా విడుదలయ్యేలా ప్రయత్నిస్తున్నామని, ఐకమత్యం తోనే హక్కులను సాధించుకోగలమని పిలుపునిచ్చారు. అనంతరం అక్రెడిటేషన్ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. యూనియన్ లో చేరిన అగస్టిన్, ఈ కార్యక్రమంలో 'వుదయం' దినపత్రిక ఎడిటర్ అగస్టిన్ తిరిగి యూనియన్‌లో చేరగా, ఆయనను విరాహత్ అలీ సాదరంగా ఆహ్వానించి




సభ్యత్వాన్ని ఇచ్చారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల సమన్వయకర్త బాలరాజు నేతృత్వంలో జరిగిన ఈ సన్మాన సభలో టియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్, మధు గౌడ్, హెచ్‌యూజే అధ్యక్షుడు శంకర్, చిన్న పత్రికల సంఘం కోశాధికారి ఆజంఖాన్, నేషనలిస్ట్ వాయిస్ ఎడిటర్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, రాజిరెడ్డి, దయానంద్, అల్వాల్ హన్మంతు, ఎస్ ఎస్ కె హుస్సేన్, మాతంగి దాస్, దైవాదీనం, బాలకృష్ణ,గోల్ల రమేష్, ఆమన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనగణన గృహ జాబితా ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**-మే 11 నుంచి జూన్ 9 వరకు జిల్లాలో గృహ జాబితా సర్వే నిర్వహణ**

**-ప్రతి ఇంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి**

**-ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలి**

**-పెద్దకల్వల గ్రామంలో జనగణన కార్యక్రమం,పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 11,నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాలో జనగణన గృహ జాబితా ప్రక్రియను సమగ్ర ప్రణాళికతో పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ**

మే 11 నుంచి జూన్ 9,2026 వరకు జిల్లాలో జనగణన గృహ జాబితా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.గృహ జాబితా సర్వేలో నీటి కనెక్షన్,మరుగుదొడ్డి,ఫోన్,ఇంటర్నెట్ సదుపాయం,ఆహారపు అలవాట్లు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నల వివరాలను ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 1548 హౌసింగ్ లిస్ట్ బ్లాకులు(హెచ్ ఎల్ బి)గుర్తించగా,ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు,800 జనాభా ఉంటుందని తెలిపారు.మే 11 నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు తప్పనిసరిగా క్యూ ఆర్ కోడ్ ఉన్న ఐడీ కార్డులు వెంట తీసుకెళ్లాలని సూచించారు.ప్రస్తుత



ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వే నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి హౌసింగ్ లిస్ట్ బ్లాక్‌కు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి గృహ జాబితా ప్రక్రియను పూర్తి చేయాలని,ప్రతి ఇంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.జనగణన చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ వివరాలు అందించాల్సిన బాధ్యత ఉందని,ఎవరూ వివరాలు ఇవ్వకుండా నిరాకరించరాదని స్పష్టం చేశారు. అనంతరం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.సాధారణ తనిఖీల్లో భాగంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. తదుపరి పెద్దపల్లి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని, ఎక్కువ సంఖ్యలో హమాలీలు,అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ మరింత వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు,ట్రక్ షీట్ జనరేషన్ వంటి ప్రక్రియలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఉప్లూర్‌లో ఘనంగా సెన్సస్-2027 గృహ గణన ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 11:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఉప్లూర్ గ్రామంలో సోమవారం సెన్సస్-2027 గృహ గణన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సెన్సస్ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు,సేవల విభజనలో మరింత పారదర్శకత,ఖచ్చితత్వం సాధ్యమవుతుందని తెలిపారు .కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.కిషన్‌తో పాటు ఎన్యుమరేటర్లు రవీందర్, మహికాంత్, శ్రీనివాస్,రంగాచారి, చంద్రకళ,గిరిధర్,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఁసెన్సస్ గణనలో ప్రజలు సరైన సమాచారం అందించి ప్రభుత్వానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# చౌట్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పీఎం శ్రీ సమ్మర్ క్యాంపుకు శ్రీకారం

### విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 11:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని చౌట్‌పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం శ్రీ (ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన, ప్రోత్సాహకరమైన, సమ్మిళిత వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలను అభివృద్ధి చేయడం పీఎం శ్రీ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. 7, 8, 9 తరగతుల విద్యార్థులకు ఈ సమ్మర్ క్యాంపులో అల్లికలు,స్పీకింగ్ ఇంగ్లీష్ తదితర అంశాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహబూబ్,చౌట్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎంఈఓ నేర ఆంధ్రయ్య, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.




# హిజ్రాల రాకపై మండలంలో నిషేధం

### శుభకార్యాల్లో డబ్బుల డిమాండ్‌పై గ్రామస్తుల ఆగ్రహం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 11:**

నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూలర్ ధర్పల్లి మండలంలో హిజ్రాల రాకను నిషేధిస్తూ గ్రామ అభివృద్ధి కమిటీ,గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంయుక్తంగా తీర్మానం చేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పెండ్లిళ్లు,గృహప్రవేశాలు తదితర శుభకార్యాల సమయంలో భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పరిస్థితిపై చర్చించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఇకపై గ్రామంలోకి హిజ్రాలకు అనుమతి ఇవ్వబోమని నిర్ణయం తీసుకున్నట్లు కమిటీ సభ్యుడు దేవతి మహేష్ తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా గ్రామంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా కమిటీ నిర్ణయానికి మద్దతు ప్రకటించారు.




# పోగొట్టు కొనిన మొబైల్ ఫోన్లు అప్పగించిన ఎస్ హెచ్ ఓ

**ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్, మే 11**



– ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ బాధితులకు 8 మొబైల్ ఫోన్లను అప్పగించారు. బాధితులు నూనె శ్యామల దేవి, ఆలూరు నారాయణ, భోజన్న, దేవేందర్, కృష్ణారెడ్డి, నారాయణ, మునిపల్లి రఘు, ఇస్సపల్లి రూపేష్ లకు మొబైల్ ఫోన్లను అప్పగించినట్లు తెలిపారు.

# సదాశివపేటలో విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్ ఏర్పాటు

## మండల విద్యాధికారి యన్ శంకర్

**( సదాశివపేట్ మే 11 )**

మండలంలో ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంది కంది మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సదాశివపేటలో విద్యార్థుల కోసం సమర్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాధికారి యన్ శంకర్ తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థిని విద్యార్థులకు డాన్స్, ఆర్ట్, కుట్టు అల్లికలు, మెహిందీ పెట్టుకోవడం, ఆటలు ఆడుకోవడం మొదలైనవి ఉంటాయని తెలియజేశారు. విద్యార్థిని ,విద్యార్థులు వేసవికాలంలో ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి యన్ శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నందికంది ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, గ్రామ సర్పంచ్ స్రవంతి విజయ భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ శివరాములు, ఏ.ఏ.పి.సి చైర్మన్ జ్యోతి, మరియు వార్డు మెంబర్లు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సదాశివపేట్ ప్రధానోపాధ్యాయురాలు జయసుధ , ఉపాధ్యాయులు, 6 నుండి 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# చట్టాన్ని అతిక్రమించి రోడ్ పక్కన బ్రిక్స్ తయారీ?

## 1/70 లో అనుమతులు ఎవరు ఇచ్చారు? అసలు ఉన్నాయా?

**వైరా (నేషనలిస్ట్ వాయిస్ మే11)**





జూలూరుపాడు మండల పరిధిలో రాష్ట్రీయ రహదారి అయినటువంటి మెయిన్ రోడ్డు పక్కన జననివాసాల దగ్గరలో ప్లేయర్స్ బ్రిక్స్ బిల్లా లను తయారు చేసి చుట్టుపక్కల గ్రామాలకు కనీసం భద్రత నియమాలు పాటించకుండా తరలిస్తున్నారు బ్రిక్స్ బిల్లలు తయారు చేసే క్రమంలో ప్లేయర్స్ వివిధ రకాల బూడిదలు వేసవి కాలం కావడంతో ఎండకు పూర్తి పొడిగా ఉండి కార్మికులు ఎత్తే క్రమంలో బూడిద గాలికి విస్తరిస్తూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటున్న పరిస్థితి కనపడుతుంది బిల్లలు తయారు చేసే క్రమంలో కనీసం నియమాల ప్రకారం నాణ్యతను పాటించినటువంటి పరిస్థితి కనపడుతుంది అంటూ కొందరు స్థానికులు వారి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా బిల్లలు తయారీ ఏర్పాట్లకు గ్రామ పంచాయతీ నుండి అనుమతులు వచ్చాయా? అలా వస్తే ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనుమతులు ఎలా వచ్చాయి? అదే కాకుండా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు భూమిని వాడుకోవడానికి లేదా వ్యాపారాలు చేయడానికి జిల్లా కలెక్టర్ లేదా ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ నుండి ప్రత్యేక అనుమతులు తీసుకోవాలి అలాంటి అనుమతులు తీసుకున్నారా? అంటూ స్థానిక ప్రజలు ఆశ్చర్యంతో చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఏవైనా వేలిసి ఉంటే వాటిపై సంబంధిత అధికారులు గట్టి చర్యలు తీసుకొని మరల అరకొర అనుమతులతో మండల వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకు రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి అలా తీసుకొని పక్షంలో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పవు అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పశువుల అక్రమ రవాణా దారుల అరెస్ట్

## 11 పశువులు, మినీ ట్రక్ స్వాధీనం

**అన్నపురెడ్డిపల్లి, మే 11, నేషనలిస్ట్ వాయిస్.**

అక్రమంగా పశువులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అన్నపురెడ్డిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి, ఒక మినీ ట్రక్కు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, సోమవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో అన్నపురెడ్డిపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఆవులు, దూడలను అక్రమంగా తరలిస్తున్న మినీ ట్రక్‌ను పోలీసులు ఆపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలో 4 ఆవులు, 7 దూడలను తరలిస్తున్నట్లు గుర్తించారు.అరెస్టు చేసిన ఇద్దరు వ్యక్తులు ములకలపల్లి మండల పరిసర గ్రామాల్లో రైతుల వద్ద నుంచి పశువులను తక్కువ ధరలకు కొనుగోలు చేసి, సూర్యాపేట సంత ద్వారా హైదరాబాద్‌లోని కబేళాలకు సంబంధించిన వ్యాపారులకు అధిక ధరలకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు, పశువులు మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిద్దరిపై బైండోవర్ చర్యలు కూడా చేపట్టినట్లు వెల్లడించారు.పశువుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే బైండోవర్‌తో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు ప్రజలకు హెచ్చరించారు.



# కొడిమ్యాల మండలంలో జనగణన--2027 తొలి దశ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ప్రారంభం.

**కొడిమ్యాల:మే11(నేషనలిస్ట్ వాయిస్).**

జనగణన--2027 తొలి దశ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ (హెచ్ఎల్ ఓ) కార్యక్రమం 11.05.2026 నుండి కొడిమ్యాల మండలంలోని గ్రామాలలో అధి కారికంగా ప్రారంభమైనది.ఈ సంద ర్భంగా తహసీల్దార్ నరేష్ కొడి మ్యాలలో సూపర్వైజర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ నిర్వహణ విధానం, ఫీల్డ్ స్థాయి బాధ్యతలు, సమాచారం సేకరణలో తీసు కోవలసిన జాగ్రత్తలు మరియు ప్రభుత్వ మార్గదర్శకాలపై సూపర్వైజర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్యూ మరేటర్లు మరియు సూపర్వైజర్లు మండలం లోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గృహాల ప్రాథమిక వివరాలను సేకరిస్తారు. జనగణన కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చేందుకు ప్రజల సహకారం అవసరమని అధికారులు తెలిపారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు.విధుల్లో పాల్గొనే సిబ్బంది అధికారిక గుర్తింపు కార్డులతో విధులు నిర్వహిస్తారని తెలిపారు.



# బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

## -ఉత్కంఠ పోరులో 'దామన్న ఫాలోవర్స్' పై 9 పరుగుల తేడాతో గెలుపు

## -ఫైనల్‌కు చేరిన రెండో జట్టుగా రికార్డు

## -యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజ్ రెబల్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 11,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి జిల్లా,కమన్‌పూర్ మండల కేంద్రంలోని పోచమ్మ కుంట మైదానంలో జరుగుతున్న స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సోమవారం జరిగిన రెండో సెమీఫైనల్ మ్యాచ్ క్రీడాభిమానులను అలరించింది. జిపిఎల్ లెజెండ్స్ మరియు దామన్న ఫాలోవర్స్ జట్ల మధ్య జరిగిన ఈ హోరాహోరీ పోరులో జిపిఎల్ లెజెండ్స్ జట్టు 9 పరుగుల తేడాతో విజయం సాధించి, ఫైనల్ కు దూసుకెళ్లింది.

**తొలుత బ్యాటింగ్‌లో రాణించిన జిపిఎల్**

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న జిపిఎల్ లెజెండ్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసింది.జట్టు సభ్యులలో మట్ట రమేష్ 22 పరుగులు,అరుణ్ 12 పరుగులతో రాణించి గౌరవప్రదమైన స్కోరును అందించారు.ప్రత్యర్థి బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినప్పటికీ,కీలక సమయాల్లో బౌండరీలతో జిపిఎల్ జట్టు స్కోరు బోర్డును పరిగెత్తించింది.పోరాడి ఓడిన దామన్న ఫాలోవర్స్.85 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన దామన్న ఫాలోవర్స్ జట్టు ఆరంభం నుండే పోరాట పటిమ కనబరిచింది.కోనేటి సత్య నారాయణ (22 పరుగులు), ముల్కల సురేష్ (17 పరుగులు) గెలుపు కోసం శ్రమించినప్పటికీ,జిపిఎల్ బౌలర్ల ధాటికి 75 పరుగుల వద్దే ఆల్ అవుట్ అయ్యారు.దీంతో జిపిఎల్ లెజెండ్స్ 9 పరుగుల స్వల్ప తేడాతో విజయాన్ని కైవసం చేసుకుని,టోర్నీలో ఫైనల్ చేరిన రెండో జట్టుగా నిలిచింది.

**ముఖ్య అతిథిగా ఆదివరాహ దేవాలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్**

ఈ సెమీఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా ఆదివరాహ దేవాలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని,మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడలు మానసిక ఉల్లా సంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజ్ రెబల్,స్థానిక నాయకులు, క్రీడాకారులు మరియు భారీ సంఖ్యలో క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## -రాబోయే 15 రోజుల్లో 90% మ్యాపింగ్ పూర్తి చేయాలి

## -ఏ నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి

## -ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి

## -వీవీఐపీ,వీఐపీ,ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 11,నేషనలిస్ట్ వాయిస్**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులు,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు.ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం,కర్ణాటక 81 శాతం,మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని,తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు,వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు.ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ,సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.దప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని,ఏ నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు.ముఖ్యంగా వీఐపీ,వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే సంచలన వార్తలు




రాకుండా చూడాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ

పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని,రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, ఎన్నికల విభాగం అధికారి విజయ్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల కాంట్రాక్ట్ వ్యవస్థలో జీవో నెంబర్-17ను రద్దు చేయాలి అని డిమాండ్

## ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ కాంట్రాక్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐడిఓసిలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కి మెమొరండం అందించిన ఖమ్మం జిల్లా నాయకులు

**వైరా (నేషనలిస్ట్ వాయిస్ మే11)**

ఖమ్మం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ముశీదు నిరసన కార్యక్రమం చేపట్టి కలెక్టర్ ఖమ్మం కి మరియు జాయింట్ కలెక్టర్ కి మెమొరాండం అందించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17ను తీసుకువచ్చి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విద్యా సంస్థలలో అవకాశం లేకుండా చేస్తూ అనేక ఇబ్బందులు గురిచేస్తుందని పేర్కొంటూ ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందవలసిన వాటను వాళ్లకు కేటాయించకుండా గుజరాత్ రాష్ట్రంలోని మఫ్ఫత్ లాల్ కంపెనీకి లోపాయికారంగా టెండర్లను అంట పెడుతూ మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి జీవో నంబర్ 17 ను వెంటనే రద్దు పరిచి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు టెండర్లలో అవకాశం కల్పించాలని కోరారు.చేవెళ్ల .కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు అదే విధంగా తెలాంగాణ రాష్ట్రశీకు చెందిన నాయకులకు మాత్రమే టెండర్ ఇవ్వాలని గత ప్రభుత్వం మాదిరిగానే టెండర్లను కొనసాగించాలని డిమాండ్ చేసారు .స్థానికవాళ్ళకే క్రాంట్రక్ట్ లు ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి చూపెట్టినట్టి అవుతుంది అని అన్నారు లేనిపక్షంలోని ప్రజా సంఘాలను నాయకులను, అందరిని కలుపుకొని దశలవారీగా పెద్ద ఎత్తున ఈ జరుగుతున్న కుట్రలపై అన్యాయంపై ప్రజలకు వివరించి ఉద్యమం చేస్తావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అసోసియేన్ నాయకులు దారా చిరంజీవి, రత్తయ్య, సుధాకర్,ఉదయ్ వారియర్,మేకల హనుమంతరావు,గొపాల రావు,జయరాజు, లలయ్య, రత్నాకర్, వై వెంకటేశ్వర్లు, రాజు, మధు, రాజేష్, సంతోష్, సురేష్, బాలరాజు,పుల్లయ్య, నర్సయ్య,జర్పుల ప్రసాద్,మేకల క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

(నల్గొండ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 11 )

కోర్లపాడ్ టోల్ ప్లాజా చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లాలో పశువుల అక్రమ రవాణా జరగకుండా జిల్లా పోలీసు శాఖ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. ఇందులో భాగంగా కోర్లపాడ్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా కంటైనర్ లారీలు, లోడ్ వాహనాలు, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, పశువుల రవాణాకు అవసరమైన అనుమతులు, డ్రైవర్ల వివరాలను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. అక్రమంగా పశువులను తరలించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. రవాణా సమయంలో పశువుల పట్ల క్రూరత్వం ప్రదర్శించినా, నిబంధనలకు విరుద్ధంగా తరలించినా సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పశువులను రవాణా చేసే వ్యక్తులు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు, కొనుగోలు రసీదులు, వెటర్నరీ ధృవపత్రాలు వెంట ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. వాహనాలలో సామర్థ్యానికి మించి పశువులను ఎక్కించరాదని, పశువులకు గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

రవాణా సమయంలో పశువులకు తాగునీరు, ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, జంతు సంరక్షణ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అక్రమ రవాణా లేదా అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వాహనాలను అడ్డుకోవడం, గొడవలకు దిగడం వంటి చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించినా వెంటనే డయల్-100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు లేదా సందేశాలు పంపించే వారిపై ఐటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. టోల్ ప్లాజాలు, ప్రధాన రహదారులు, అంతర్‌జిల్లా సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా బృందాలు పనిచేస్తాయని తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పి వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, నకేరేకల్ సీఐ హరిబాబు, కేతపల్లి ఎస్.ఐ సతీష్, శాలిగౌరారం ఎస్.ఐ సైదులు మరియు సిబ్బంది ఉన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే కు"" మహాత్మా"" అనే బిరుదు ప్రధానం చేసిన రోజులి

(సిద్దిపేట జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 11)



హుస్నాబాద్ పట్టణంలో ప్రముఖ సంఘ సేవకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1888లో మే 11న మహాత్మ జ్యోతిరావు పూలేకు మహాత్మ అనే బిరుదు ప్రదానం చేసిన రోజని ఆయన అన్నారు పూలే జీవిత చరిత్ర పుస్తకాలు నేటి యువత పటించాలని ఆయన కోరారు బీసీలు పూలే గనుక చదివితే ఈ దేశంలో బానిసత్వం పోయి ఆత్మగౌరవ పోరాటాలు మొదలయితాయని ఆయన అన్నారు నేటి యువకులు గులాం గిరి వంటి పూలే రచనలు జీవిత చరిత్ర చదవాలని ఆయన పేర్కొన్నారు భారతదేశంలో స్త్రీల విద్య కోసం ఆ రోజుల్లో నిరంతరం కృషి చేసిన స్త్రీలకు విద్యను అందించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయనను కొనియాడారు సత్యశోధన అనే సంస్థను స్థాపించి విద్యా సామాజిక ఉద్యమాలు బహుజనుల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మహానుభావుడు వారు అన్నారు బీసీల ఐక్యతకు రానున్న రోజుల్లో మన హక్కులు సాధించేంతవరకు అలుపెరుగని పోరాటం చేయాలని ఆయన పేర్కొన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు భారతదేశానికి ఆదర్శ దంపతులని స్ఫూర్తి దాతలని ఆయన పేర్కొన్నారు వారి జీవిత చరిత్రను ఆదర్శం తీసుకుని నేటి యువత మేలుకొని ముందుకు పోవాలని ఆయన పేర్కొన్నారు

## ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అదనపు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సైదులు

వైరా (మే 11 నేషనలిస్ట్ వాయిస్ ).



భద్రాచలం అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సైదులు ఏన్కూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కంప్రెహేన్సివ్ ఎమర్జెన్సీ అబ్సతేట్రిక్ మరియు న్యూ బోర్న్ కేర్ (జజుమీాచీజ) , బర్త్ వెయిటింగ్ హాల్ ను సందర్శించినారు. ఈరోజు జరిగిన ఏఎంసి క్లినిక్ ప్రోగ్రాంలో పాల్గొని గర్భవతులు అన్ని పరీక్షలు చేయించు కొని ఎం సి పి కార్డ్ నందు నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేసినారు. అదేవిధంగా గర్భవతులు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలియపరిచారు. మండల పరిధిలోని 21 మంది ఆర్.ఎం.పి లకు బయో మెడికల్ వేస్టేజ్ పై అవగాహన కల్పించినారు. బయో మెడికల్ వేస్టేజ్ లో మొత్తం మూడు రకాల బీన్స్ ఉంటాయని తెలియజేసి ఏ బిన్ లో ఏ రకమైన వేస్టేజ్ వేయాలో తెలియజేశారు. ఎల్లో కలర్ డస్ట్ బిన్ నందు గాజు గుడ్డలు, శరీర ద్రవాలు, రక్తపు సంచులు, గడువుతీరిన మందులు వేయవలెను. అదేవిధంగా రెడ్ కలర్ బిన్ నందు సెలైన్ బాటిల్స్, ప్లాస్టిక్ సంచులు వేయవలెను బ్లూ బిన్ నందు గాజు సీసాలు, ఇన్ ప్లాంట్స్ వేయవలెను. వైట్ బిన్ నందు సర్జికల్ బ్లేడ్స్ పగిలిన గాజు సీసా ముక్కలు షార్ప్ వస్తువులను దీనిలో వేయవలెను. అదేవిధంగా మండలంలోని ఆర్ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆర్ఎంపీలు అందరు కూడా బయో మెడికల్ వేస్టేజ్ బిన్స్ ను తప్పకుండా వాడాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ గారు పాల్గొన్నారు

## అస్తవ్యస్తంగా కంది గ్రామపంచాయతీ డ్రైనేజీ వ్యవస్థఓట్ల కోసమేనా ఇంటి దగ్గరికి వచ్చి అడిగే ప్రజా ప్రతినిధులుప్రజల ఇబ్బందులు పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

(సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ మే 11 )



ముఖ్య కేంద్రమైన కంది పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నది. సంగారెడ్డి జిల్లా కంది మండలంలో భారీగా రోడ్లను ఆక్రమించడం జరుగుతుంది. ముఖ్యంగా రోడ్లను ఆక్రమించారు అనేది పక్కన పెడితే. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా ప్రధాన కేంద్రమైన మైల్ స్టోన్ రెస్టారెంట్ ప్రక్కన గల. బి.జె.పి ఆఫీస్ కి పోయే రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ చాలా దారుణంగా ఉంది. ప్రతి రోజు ఇదే రహదారిలో తెలంగాణ రాష్ట్ర బి.జె.పి ప్రజా ప్రతినిధులు ప్రయాణిస్తూ ఉంటారు. పట్టించుకుండే వారు లేరు అని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు... ముఖ్యంగా ఇంటి పన్నులు కడుతున్న కంది మండల పంచాయతీ అధికారులు అస్త వ్యస్తమైన డ్రైనేజీ పనులను పట్టించు కోవడంలేదని ఆ మార్గంలో ప్రయాణించే కాలనీవాసులు వాహనదారులు కోరుచున్నారు. ఇప్పటికైనా సంగారెడ్డి జిల్లా కంది మండల పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దాలని కాలనీ వాసులు కోరుచున్నారు..

## పాఠశాలల మౌలిక వసతులకు ప్రభుత్వం కృషి..

పెద్ద శంకరంపేట ,మే11: నేషనలిస్ట్ వాయిస్:

గ్రామీణ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఎం ఆర్ జీ ఎస్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించనున్న ప్రహరీ గోడకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన 90 రోజుల ప్రణాళికలోని 'బడి బాట' కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించడంలో భాగంగా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం శంకరంపేట కేంద్రంలో పలువురు ఇందిరమ్మ లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి , హౌసింగ్ ఏఈ కౌశిక్, డి ఈ సుభద్ర, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, అసురి మురళి పంతులు, దానం పల్లి నారా గౌడ్, పేట సర్పంచ్ జంగం రేణుక తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ మృతి -కౌకుంట్లలో విషాదం

దేవరకద్ర, మే 11 నేషనలిస్ట్ వాయిస్:



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మాజీ ఎంపీటీసీ పాపి గాని కిష్టన్న భార్య మాజీ ఎంపిటిసి పాపి గాని పద్మమ్మ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. దీంతో కౌకుంట్ల లో తీవ్ర విశాధ ఛాయాలు అలుము కున్నాయి. అందరితో కలిసి మెలిసి ఉండే పద్మమ్మ ఇక లేదన్న వార్తను ఆమె కుటుంబ సభ్యులు జీర్ణించు కోలేకపోతున్నారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ఆమె పార్టీవ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర, మే 11 నేషనలిస్ట్ వాయిస్:



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మాజీ ఎంపీటీసీ కిష్టన్న కుటుంబ సభ్యులను సోమవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ కిష్టన్న భార్య మాజీ ఎంపిటిసి పద్మమ్మ గుండెపోటుతో సోమవారం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల కౌకుంట్ల గ్రామానికి వచ్చి మృతురాలు మాజీ ఎంపీటీసీ పద్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం

### -దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర,మే 11 నేషనలిస్ట్ వాయిస్:

బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలం చౌలతండా పరిధిలోని ఏకులగట్టు తండాలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. అలాగే మూసాపేట్ మండలం దాసర్ పల్లిలో కూడా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## విద్యార్థులకు క్రీడల్లో మెలకువలను నేర్పించాలి జిల్లా కలెక్టర్ అంకిత్

వైరా (నేషనలిస్ట్ వాయిస్ మే11)



విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించడానికి సమ్మర్ క్యాంపును ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు 99 రోజులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషన్ వీక్ ను పురస్కరించుకొని జూలూరుపాడు లో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బాలికల కోసం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును కలెక్టర్ ప్రారంభించారు సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రీడల్లో మెలకువలను నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు విద్యార్థులు విద్యాతో పాటు క్రీడల్లో రాణిస్తే తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చు అన్నారు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా బాలికలలో స్కిల్స్ ను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు శిబిరానికి హాజరైన బాలికలకు నాణ్యమైన విద్య బోధన అందించటంతో పాటు వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు అనంతరం కలెక్టర్ మండల పరిధిలో ఉన్న దండుమెట్ట తండా ప్రాథమిక పాఠశాలలో రెండు లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న బాలుర మరుగుదొడ్డి నిర్మాణానికి అదేవిధంగా పాపకొల్లులో పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో 1,10 లక్షల నిధులతో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో అజయ్ ఎంఈఓ జుంకీలాల్ ఎంపీఓ తులసి రామ్ ఎస్ ఓ పద్మజ ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో త్వరలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు... వొడితల ప్రణవ్..

### ప్రణవ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

### వైద్య రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి

హుజురాబాద్, మే 11, నేషనలిస్ట్ వాయిస్ :



హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రిలో త్వరలో ట్రామా కేర్ సెంటర్ ప్రత్యేక విభాగం ఏర్పడబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ట్రామా సెంటర్ రహదారి వెంబడి ప్రమాదాలు జరిగినప్పుడు త్వరితగతిన స్పందించి క్షతగాత్రులను తక్షణ చికిత్స అందించ డానికి ఉపయోగ పడుతుందని. వరంగల్, కరీంనగర్ ప్రధాన పట్టణా లకు మధ్యన హుజురాబాద్ ఉండడం వల్ల ఈ సెంటర్ రావడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహాతో ఇటీవల పలుమార్లు చర్చించగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో వైద్య రంగంలో అనేక నూతన మార్పులు తీసుకొచ్చి పేదలకు సరైన సమయంలో వైద్య సేవలు అందిస్తున్నామని ప్రణవ్ పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

వైరా (నేషనలిస్ట్ వాయిస్ మే11)

జూలూరుపాడు మండలం గుండెపూడిలోని యల్లంకి గార్డెన్ లో జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండా గ్రామానికి చెందిన మూడ్ ఈర్య, జ్యోతి దంపతుల కుమారుడు చందునాయక్-అనూషల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు అందించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, స్థానిక నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## గుండె పోటుతో మృతి చెందిన ఎర్ర గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**(పుట్టపర్తి నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక : మే11)**

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో తెలుగుదేశం కార్యకర్త ఎర్రగోపాల్ నాయక్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పరామర్శించారు. ఎర్ర గోపాల్ మృతి అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్వీనర్ బోయ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ,అంబులెన్స్ రమేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం..

### ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు ఓపికగా విన్న జిల్లా ఎస్పీ

**( సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ మే 11 )**


ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశాలుజిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు..జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం

**మహబూబ్నగర్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 11**

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం నేరుగా స్వీకరించి శ్రద్ధగా విన్నారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిశీలించిన అదనపు ఎస్పీ సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం గారు మాట్లాడుతూ, “ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం చూపేందుకు ఒక వేదికగా పనిచేస్తోంది. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నాము” అని పేర్కొన్నారు.




## నేడే దళిత క్రైస్తవ హక్కుల సదస్సు

### -హలో పాస్టర్స్, ఛలో కరీంనగర్ విజయవంతం చేయాలి..

### -జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బడుగు లాజరస్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 11, నేషనలిస్ట్ వాయిస్:**



దళిత క్రైస్తవుల హక్కుల కోసం నేడు జరుగుతున్న అవగాహనా సదస్సును విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బడుగు లాజరస్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గార్డెన్ లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ మంద కృష్ణ మాదిగ హాజరవ్వానున్నారని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయం, దళిత క్రైస్తవుల హక్కులు, భారత రాజ్యాంగం దళిత క్రైస్తవులకు అందించే అనేక విషయాలపై అవగాహనా కల్పిస్తారని తెలిపారు. తమ హక్కుల కోసం దళిత క్రైస్తవులు సదస్సుకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లాలోని పాస్టర్స్, సంఘం పెద్దలు, విశ్వాసులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బడుగు లాజరస్ పిలుపునిచ్చారు.

# వేసవి శిబిరాల్లో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ మే 11**

వేసవి శిబిరాల్లో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం యాపల్‌గూడ పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'విద్యా వారోత్సవాల' సందర్భంగా సమ్మర్ క్యాంప్, బడి బాట కార్యక్రమాలను అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సమ్మర్ క్యాంపులో స్వయంగా తబలా, హార్మోనియం ను వాయించి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుండి ఈనెల 17వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులకు భారం లేకుండా, ఉచితంగా పాఠశాలల్లోనే 15 రోజుల పాటు వేసవి శిబిరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. విద్యార్థులు తమ ఆసక్తిని బట్టి మ్యూజిక్ (హార్మోనియం, తబలా), కోడింగ్, యోగా, క్రీడల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'టాలెంట్ మేళా' నిర్వహిస్తామని, నిరంతరం అభ్యాసం చేయడం ద్వారానే నైపుణ్యం వస్తుందని హితవు పలికారు. ఈ అకడమిక్ ఇయర్ నుండి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.అదేవిధంగా, జిల్లాలో ప్రారంభమైన జనగణన ప్రక్రియకు ప్రజలు సహకరించాలని, ఎన్యూమరేటర్లు ఎటువంటి వ్యక్తిగత సమాచారం లేదా ఓటిపిలు అడగరని, ప్రజలు అపోహలు పడకుండా వివరాలు అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినోద్ రెడ్డి, సర్పంచ్ నీరోష్ , ఉప సర్పంచ్ సర్పంచ్ దత్తు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, మామిళ్ళ పార్వతి, ఎంఈఓ రమేష్ రెడ్డి, ఏఏమో లక్ష్మణ్, సెక్యూరిటీ సెక్రటరీ సెక్టోరియల్ అధికారి రఘు రమణ, సంతోష్, లింగు, ఉపాధ్యాయులు కట్టా వేణు, కె.శ్రీనివాస్ రెడ్డి, జావిద్ అలి, స్వామి, అధికారులు, విద్యార్థులు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### -దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్-సంకల్ మద్ది కేజీబీవీ పాఠశాల సమ్మర్ క్యాంపులో ఎమ్మెల్యే జీఎంఆర్

**దేవరకద్ర, మే 11 నేషనలిస్ట్ వాయిస్:**




ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ మండలం సంకలమద్ది సమీపంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులను పట్టించుకోలేదని, పదేళ్ల పాలనలో టీచర్ల నియామకాలను చేపట్టలేదని, విద్యాశాఖకు నిధులు కేటాయించలేదని బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడంతో పాటు 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, 15 ఏళ్ల తర్వాత సుమారు 19,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, స్కూలు ప్రారంభమైన మొదటి వారంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు పంపిణీ చేశామని, పదేళ్లలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు.దేవరకద్ర నియోజకవర్గం లో గత పాలకులు పదేళ్లు అధికారంలో ఉండి, కనీసం డిగ్రీ కాలేజ్ ను ఏర్పాటు చేయలేకపోయారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు చేశామని, చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సమ్మర్ క్యాంప్ లో అధ్యాపకులు ఇస్తున్న శిక్షణను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని, విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుందని తెలిపారు. చదువుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చుని అన్నారు. తాను, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

### హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్

**జమ్మికుంట, మే 11, నేషనలిస్ట్ వాయిస్**



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి, మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టే చేసి, అనంతరం సెక్షన్లు మార్చి కేసును బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.రెండేళ్లుగా బాధితురాలు వేధింపులు ఎదుర్కొంటున్నప్పటికీ ఇప్పటివరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి “ ఎవరైనా నేరం చేస్తే, ప్రముఖుల కుటుంబ సభ్యులైనా కఠిన చర్యలు తీసుకుంటాం ” అని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కేంద్రమంత్రి తనయుడి పేరు బయటకు రావడంతో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. రైతుల పక్షాన కేటీఆర్ నిర్వహించిన సదస్సులో బీఆర్ఎస్ నాయకులపై వెంటనే నాన్‌బెయి లబుల్ కేసులు పెట్టిన పోలీసులు, ఈ కేసులో మాత్రం నిందితుడిపై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నిందితుడిని శిక్షించాలని చెబుతుంటే, తెలంగాణలో మాత్రం బీజేపీ నాయకులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.బీజేపీ నాయకుల అరాచకాలకు రాష్ట్ర ప్రభుత్వం కవచంగా మారిందని మండిపడ్డారు.బాధితురాలికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశం హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో నిర్వహించగా పార్టీ నాయకులు పాల్గొన్నారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి. బాధితురాలికి న్యాయం చేయాలి. పోక్సో కేసును బలహీనపరిచే కుట్రలు ఆపాలి అని డిమాండ్ చేశారు.

# గట్టు మండల ఇంటర్మీడియట్ విద్యార్థుల కొరకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ మంజూరు చేయాలి

### కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించినకొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్టేట్ సెక్రెటరీ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి

**(జోగులాంబ గద్వాల జిల్లా మే 11)**



గట్టు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో దాదాపు 400 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రధానంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ప్రతిరోజూ కాలేజీకి వచ్చి చదువు కుంటున్నారు. అయితే సరైన రవాణా సౌకర్యాలు మరియు వసతి గృహాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్టేట్ సెక్రెటరీ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గట్టు మండలానికి భవిష్యత్తులో డిగ్రీ కళాశాల కూడా మంజూరయ్యే అవకాశాలు ఉన్నందున ముందస్తుగా పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయడం అత్యవసరమని తెలిపారు. ప్రస్తుతం వసతి సౌకర్యం లేక చాలామంది విద్యార్థులు ప్రతిరోజూ దూర ప్రాంతాల నుండి ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొంత మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బం దుల కారణంగా మధ్యలోనే చదువును నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బాలికలు ప్రతిరోజూ దూరప్రాంతాల నుంచి ప్రయాణించడం భద్రతా పరంగా కూడా కష్టసాధ్యంగా మారిందని, దీంతో చాలామంది తల్లిదండ్రులు చిన్న వయస్సులోనే వివాహాలు జరిపించి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తు న్నారని తెలిపారు. అదేవిధంగా బాలురు కూడా చదువును కొన సాగించలేక కూలీ పనులు, సిమెంట్ పనులకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఆశయాలు, లక్ష్యాలు మధ్యలోనే ఆగిపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిం చేందుకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత శాతంలో వెనుకబడిన మండలాల్లో గట్టు మండలం ఒకటిగా నిలిచిందని, గట్టు మండలాన్ని విద్యా పరంగా ముందుకు తీసుకెళ్లాలంటే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తక్షణమే గట్టు మండలానికి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ మంజూరు చేయాలని కలెక్టర్ ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన విభాగం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు తిరుమలేష్, అమరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట టౌన్ రిపోర్టర్ నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 11**

సదాశివపేట పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న టి జి ఐ ఐ సి కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది1 మొదటగా సదాశివపేట ఐబి లో పట్టణానికి చెందిన 20 మంది లబ్దిదారులకు 6 లక్షల 39వేల రూపాయల ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది2.పట్టణంలోని 6 వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి గల 30 లక్షల విలువగల సిసి రోడ్ వర్క్ ప్రారంభించడం జరిగింది3 మరియు పట్టణంలోని 23 వార్డు సిద్దాపూర్ కాలనీలో మరియు 9వ వార్డ్ ప్రియదర్శినికాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ఇనాగరేషన్ ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సి డి సీ చైర్మన్ రామ్ రెడ్డి గారు సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ గారు మరియు వైస్ చైర్ పర్సన్ రేణుక గారు పట్టణ కౌన్సిలర్లు కోఆప్షన్లు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్నా డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మే 11 నేషనలిస్ట్ వాయిస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం పేదలందరికీ సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మనూర్ మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు గొల్ల అనిత (భర్త పండరి), గొల్ల లక్ష్మి (భర్త మల్లేష్), మరియు ఫర్వీణ్ బేగం (భర్త మహేబుసబ్) నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల ఇళ్ల వద్ద రిబ్బన్ కట్ చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని, నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివాజీ రావు పాటిల్, ఉప సర్పంచ్ అంజయ్య,అశోక్ రావు, లక్ష్మా రెడ్డి, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మే 11 నేషనలిస్ట్ వాయిస్**


నారాయణఖేడ్ మండలం జుక్కల్ శివారులోని మహాత్మా జ్యోతిబా పూలె పాఠశాల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డిగ్రీ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ విద్యార్థులతో ముఖాముఖి. నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 45 లక్షలతో పాఠశాల అభివృద్ధి నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల మహాత్మా జ్యోతిబా ఫులే బాలుర పాఠశాలలో నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం 45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పాఠశాల మరమ్మతు పనులకు ఆయన అధికారికంగా శంకుస్థాపన చేశారు. నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.అనంతరం నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొని, విద్యా వారోత్సవాల ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో సరదాగా గడుపుతూ, వారి విద్యాభ్యాసం మరియు భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను అన్ని రకాలుగా బలోపేతం చేస్తాం" అని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రుక్మిణి గోపాల్ రెడ్డి షారుఖాన్ మహేష్ చౌహన్ మున్సిపల్ కౌన్సిలర్లు, వినయ్ జుక్కల్ గ్రామ సర్పంచ్,యాదవ్ రెడ్డి మాజీ సర్పంచ్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల మరియు కళాశాల అధ్యాపక బృందం,మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నా శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మే 11 నేషనలిస్ట్ వాయిస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధిలోని జంబికుంట గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి చెందిన మ్యాక సంగమ్మ-రాంరెడ్డి, ఉప్పరి శశికళ-సాయిలు, మరియు బేగారి కమల-సంజీవులు దంపతులు తమ నూతన గృహాల్లో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ "పేదల సొంతింటి కల సాకారం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అర్హులైన ప్రతి పేదవాడికి గూడు కల్పించేలా కృషి చేస్తున్నాం. నూతన గృహాల్లో ప్రవేశించిన లబ్ధిదారుల కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలమ్మ కృష్ణ, గ్రామ సర్పంచ్,రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్, నరసింహా రెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిజామాబాద్ నగరంలోని కలెక్టరేట్ ఎదుట ట్రాన్స్‌జెండర్ల ధర్నా

**బాల్కొండ నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే**

తమను గ్రామాల్లోకి రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రజావాణి లో అధికారులకు ఫిర్యాదు చేశారు.

**వీడీసీల నిర్ణయంపై ఆగ్రహం**

ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి గంగ, జరీనా బేగం మాట్లాడుతూ.. గ్రామాల్లోకి ట్రాన్స్‌జెండర్లు వీడీసీలు ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటీవల సిరికొండ మండలం మైలారం గ్రామంలో చిన్న పిల్లల్ని అపహరిస్తున్నారంటూ భౌతిక దారులకు దిగారన్నారు. అలాగే నందిపేట మండలం హస్నాపూర్ లో హిజ్రాలను జీపీలో అక్రమంగా నిర్బంధించారని పేర్కొన్నారు. మోపాల్ మండలం లో హిజ్రాలు రావొద్దంటూ పోస్టర్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్నారు.

**ఎంతవరకు న్యాయం..**

తమను పూర్తిగా సామాజిక బహిష్కరణ చేయడం ఎంతవరకు సబబని ట్రాన్స్?జెండర్లు ప్రశ్నించారు. ఎక్కడైనా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు జరిగితే వెళ్లి వారిని ఆశీర్వదించి ఇచ్చినంత తీసుకొని వస్తామని.. అలాంటి తమపై దుష్ప్రచారం చేయడం సరైనది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కమిటీలు ఎస్సీ, ఎస్టీ బీసీలను బహిష్కరణ చేస్తే నేడు హిజ్రాలను సైతం బహిష్కరణ చేయడం పూర్తిగా చట్ట విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ట్రాన్స్ జెండర్లపై భౌతికదాడులను నిరోధించాలని మానవ



హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వీడీసీలపై చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్?జెండర్ల సంక్షేమ సంఘం సభ్యులు వంకాయల అక్షర, ఆర్తి, శ్యామల, ఆసది, అలక, ప్రియ తదితరులు పాల్గొన్నారు.


# మైనర్ బాలికకు న్యాయం చేయాలి

**-బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్ట్ చెయ్యాలి -పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి**

**- కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 11, నేషనలిస్ట్ వాయిస్:**

కోరుట్ల పట్టణ కేంద్రంలో సోమవారం మైనర్ బాలికు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ... గత మూడు రోజులుగా ఘటనపై ఎలాంటి స్పందన లేకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మైనర్ బాలికకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. "రక్షకుడే భక్షకుడు అయ్యాడు" అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోక్సో చట్టం ప్రకారం 24 గంటల్లోనే అరెస్ట్ చేయాల్సి ఉండగా ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. సాధారణ వ్యక్తి అయితే వెంటనే అరెస్ట్ చేసే పోలీసులు, అధికార పార్టీకి చెందిన వారి విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు.. బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే తొలగించాలని, బాలికకు పూర్తి రక్షణ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గాని, కేంద్ర మంత్రులు గాని ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు.. బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నాయకులు ఈ ఘటనపై స్పందించి ఆ చిన్నారికి న్యాయం జరిగేలా ముందుకు రావాలని కోరారు.. మహిళల భద్రతపై పెద్ద పెద్ద మాటలు చెప్పే నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని



ప్రశ్నించారు. బాలికకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు...

# ఐటీఐ,ఏటిసి లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

**-రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఈ.సురేందర్-మే 14 నుండి జూన్ 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**

**-10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 11, నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐలు),ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్,ఈ.సురేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్‌సీ మెమో,బోనాఫైడ్,కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్,టీసీ తదితర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అభ్యర్థులు మే 14,2026 నుండి జూన్ 8,2026 వరకు ఐటిఐ,తెలంగాణ వెబ్‌సైట్ (ఐటిఐ.తెలంగాణ.జిఓవి.ఐఎన్) ద్వారా రూ.100 వెరిఫికేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.2026 ఆగస్టు 1 నాటికి 14 సంవత్సరాల వయస్సు పూర్తి చేసిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని,అభ్యర్థులు తమ సొంత మొబైల్ నంబర్,ఈ-మెయిల్ ఐడీని ఉపయోగించాలని,దరఖాస్తు సమయంలో ఉపయోగించిన మొబైల్ నంబర్,ఈ-మెయిల్ ఐడీని ఐటీఐ పూర్తి అయ్యే వరకు మార్చరాదని సూచించారు.మార్చిన పక్షంలో అడ్మిషన్ రద్దయ్యే అవకాశం ఉందని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ సంఖ్యలో ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉందని,జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గం

**ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్, మే 11:**

ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గాన్ని గురుస్వాముల సమక్షంలో సోమవారం నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షునిగా పుట్టి మురళి, కార్యదర్శిగా మీసాల రవి, కోశాధికారిగా గాజరెడ్డి నర్సారెడ్డి, గౌరవఅధ్యక్షులుగా పెంట జలంధర్, గౌరవ సలహాదారులుగా జనార్ధన్ గౌడ్, రెడ్డి ప్రకాష్, పోల సుధాకర్, మసాలా సత్యనారాయణ, కాటిపల్లి వెంకటరెడ్డి(పెద్దకాటి), నూతుల శ్రీనివాస్, దత్తు ప్రభు, తిరుపతి రెడ్డి, కొట్టాల సుమన్, వందన లక్ష్మీనారాయణ, ఖందేష్ శ్రీనివాస్, గంట విప్లవ్, పూల నర్సయ్య, పూజ నరేందర్, ఉపాధ్యక్షులుగా బాలాజీ గంగామోహన్, కత్రాజీ ఉదయ్, నందు, దొడ్ల గోపాల్, గటడి గంగా మోహన్ (పెర్కిట్), మహేష్ మోటార్స్ మహేష్, సహాయ కోశాధికారిగా షేర్ ఒడ్డేన్న, సంయుక్త కార్యదర్శిలుగా సియట్ అశోక్, పూల ప్రసాద్, ఏనుగు రాహుల్, బాశెట్టి రాజేందర్ (పెర్కిట్),రాజేందర్ (బాపు), భజన మండలి సాంస్కృతిక కార్యక్రమాల ఇన్చార్జిగా శ్రీహరి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మగ్గిడి వెంకటేష్, నూతుల జైపాల్, జన్నెపల్లి రంజిత్, ధన్పాల్ శివ, శుభం, సభ్యులుగా గోల్డ్ కిషన్, కాసుల నవీన్, గంగాధర్ గౌడ్, గుజరాతి సాగర్, సర్జికల్ రాజేష్, తదితరులను నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు అప్పగించిన గురుతర బాధ్యతను శ్రద్ధతో, భక్తితో అయ్యప్ప సేవా సమితి అభివృద్ధి కోసం పాటుపడతానని, నూతన ఆలయ నిర్మాణానికి, అయ్యప్ప మాల ధారణ సమయంలో స్వాములకు మౌలిక వసతులు, మాస పూజ, అన్న వితరణ సమయంలో తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి



సహకరించిన, కృషి చేసిన గురు స్వాములు అందరికీ పాదాభివందనాలు తెలిపారు. ప్రతి అయ్యప్ప స్వామి భక్తులతో మమేకమై, గురు స్వాముల సలహా సూచనల మేరకు సేవ సమితి అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులతోపాటు, కౌన్సిలర్లు సడక్ వినోద్, నర్మే నవీన్, సురేష్, నరేష్, అల్జాపూర్ మహేందర్, మీసాల రాజేశ్వర్, గిరీష్, సృజన్, గంగాధర్, మీసాల మహేష్, పూల నాగి తదితరులు పాల్గొన్నారు.

# గుంతను పూడ్చిన సామాజిక సేవకుడు

**కొడిమ్యాల:మే11(నేషనలిస్ట్ వాయిస్).**

అది నిత్యం పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే మెయిన్ రోడ్డు ఆ రోడ్డుపై గుంత ఏర్పడింది.గుంత రోజు రోజుకి పెద్దదై ప్రమాదాలకు కారణ మవుతుందని గ్రహించి ఆ గుంతని పుడ్చాడు చెప్యాల గ్రామానికి చెందిన సామజిక సేవకుడు పిట్టల శ్రీనివాస్, వివరాల్లోకి వెళ్తే వేములవాడ నుండి జగిత్యాల వెళ్లే ప్రధాన రహదారి మార్గం చెప్యాల గ్రామంలో గుంత ఏర్పడి ప్రమా దాన్ని తలపిస్తున్నది. ప్రధాన రహదారిపై ఏర్పడ్డ భారీ గుంతను గ్రామానికి చెందిన పిట్టల శ్రీనివాస్ కాంక్రిట్ మట్టి కలిపి పూడ్చివేశాడు .ఈ సందర్భంగా పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం ఇదే రోడ్డుపై గ్రామ సమీపంలో గుంతను పూడ్చి వేశామన్నాడు,జగిత్యాల నుండి వేములవాడ వెళ్ళే ప్రధాన రహదారిలో చెప్యాల గ్రామము ఎర్ర కుంట్ల చెరువు వద్ద కల్వర్టు కుంగిపోవడంతో తారు రోడ్డుకు పెద్ద గుంత పడింది. పెద్ద హనుమాన్ జయంతి ఉండటంతో వచ్చి వెళ్ళే హనుమాన్ దీక్ష పరులు,ఇతర వాహన దారులను దృష్ట్యా గుంతలను రాళ్ళతో పూడ్చి పై నుండి మట్టి పోయడం జరిగిందని ఇది నాసామజిక బాధ్యత అని తెలిపాడు .





# ప్రజల కోసం చేసే పోరాటాన్ని ఏ కేసు ఆపలేదు

- దుద్దిళ్ల నీచ చరిత్రను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలే
- 420హమీలు ఎందుకు నెరవేర్చలేదంటే అక్రమ కేసులు
- నాడు పోలీసులపై దుష్ప్రచారం చేసి నేడు వాడుకుంటున్నరు
- ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యేపై ఒక్క కేసు ఉందా
- అధికారంలో ఉన్నప్పుడు దేశద్రోహం కేసు పెట్టించిన ఘనత దుద్దిళ్లదే
- ఆరు గ్యారెంటీలు 420హమీలు నెరవేర్చేదాక మా పోరాటం ఆగదు

-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 11,నేషనలిస్ట్ వాయిస్**

ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల కోసం చేసే పోరాటాన్ని ఈ అప్రజాస్వామికమైన కేసులు అపలేవని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.6 గ్యారెంటీలు,420 హామీలు యూరియా కోసం రైతుల,ప్రజల సమస్యల కోసం ధర్నా,నిరసనలు చేపట్టిన క్రమంలో ప్రతి పక్ష నాయకులు మీద నమోదైన కేసులకు సోమవారం మంథని కోర్టుకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు.మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అదికారంలో లేనప్పుడు పోలీసులను అనేక మాటలు అని అనేక విదాలుగా హింసించి దుష్ప్రచారం చేసి వాళ్లనే అదికారంలోకి వచ్చాక ఏ విధంగా వాడుకుంటున్నడో గమనించాలని,తాము 420హమీల సృష్టికర్త దుద్దిళ్ల శ్రీధర్‌ను 420 హమీలు ఎందుకు నెరవేర్చలేదని మహనీయులు మహాత్మాజ్యోతిరావుపూలే,డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడానికి వెళ్లే మాపై దొంగ కేసులు బనాయించి ప్రజలకు ఇబ్బందికరంగా రోడ్డుకు అడ్డంగా ఉన్నామని,కలహాలు సృష్టించేలా మట్లాడామని,ఏదో కుట్ర చేయడానికి వచ్చామని ఇద్దరు కానిస్టేబుళ్లలో ఒకే ఫార్మాట్‌లో రాసి కేసులు పెట్టిండ్లని ఆయన వివరించారు. ఆనాడు మంథని ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క కేసు అన్న ఉన్నదా ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎటువంటి కేసులు లేవని,ఆనాడు అదికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షలపై తెలంగాణ ఉద్యమంలో దేశద్రోహం కేసులు పెట్టించిన చరిత్ర దుద్దిళ్ల శ్రీధర్‌దేనని ఆయన విమర్శించారు. మాలాంటి వాళ్లు రైతుల కోసం యూరియా బస్తాల కోసం అడిగితే రౌడీషీట్ పెట్టించారని,ఈనాడు మళ్లీ అదే తంతు కొనసాగుతుందన్నారు.ఎప్పుడు మంత్రి సీట్ల కూర్చుంటే అప్పుడు అశాంతి ప్రజలకు ఏమాత్రం మేలు జరుగదని,ఏ అధికారి కూడా స్వతంత్రంగా పని చేయడని ఆయన అన్నారు.ఇక పోలీసులు అయితే కాంగ్రెస్ కండువా కప్పుకుని తిరుగుతాండ్లని ఆయన వివరించారు. ప్రభుత్వాలు వస్తుంటయ్ పోతుంటయ్ ఈ విధంగా పోలీసులే కేసులు పెట్టడం సరైంది కాదన్నారు.ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్షంలో ఉండి మాజీ ఎమ్మెల్యేగా ప్రజల కోసం మాట్లాడే హక్కు ఉంటుందనే కనీసం జ్ఞానం లేకపోవడం అవమానకరమన్నారు.దుద్దిళ్ల శ్రీధర్‌ను గొప్పగా ఆలోచించకనే వాళ్లు ఆయన చరిత్రను అర్థం చేసుకోవాలని,దుద్దిళ్ల శ్రీధర్ లోపల చీకటి బయటకు మాత్రం చాలా గొప్పగా కనబడుతడని ఆయన అన్నారు.తనపై బనాయించిన కేసుల ద్వారా ఏం సాధించగలవని మా అంటే నెలకోసారి కోర్టుకు తింపుతవ్ అని ఆయన అన్నారు.ఉన్నత చదువులు చదవినట్లుగా దానికి అర్థం ఉండాలంటే 420హమీలు నెరవేర్చాలని,6గ్యారెంటీలు 420హమీలు నెరవేర్చేదాకా మా పోరాటం ఆగదని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేవారు.



# పెద్దపెల్లిలో మహిళల భద్రతపై షీ టీమ్ అవగాహన సదస్సు

## వేధింపులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్ఐ లావణ్య

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 11,నేషనలిస్ట్ వాయిస్**

రామగుండం సీపీ ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జాగృతి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్ఐ లావణ్య పాల్గొని మహిళల భద్రత,బాలల రక్షణ,ఆన్‌లైన్ మోసాలు మరియు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.మహిళల రక్షణ కోసం ప్రతిరోజూ బస్టాండ్లు,ప్రధాన చౌరస్తాలు,జనసమ్మర్థ ప్రాంతాలు,కళాశాలల వద్ద షీ టీమ్ నిరంతరం పహారా నిర్వహిస్తోందని తెలిపారు.ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు,విద్యార్థినులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.అత్యాశకు లోనై సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,లోన్ యాప్‌ల బారిన పడవద్దని సూచించారు.ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నా లేదా బెదిరింపులు ఎదురైనా వెంటనే 100 లేదా 112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సురేష్,మౌనిక,స్నేహలత తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

## -హమాలీల కోరత లేకుండా చర్యలు తీసుకోవాలి

## -ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మంత్రి అడ్లూరి

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 11,నేషనలిస్ట్ వాయిస్:**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా బుగ్గారం, గోపులాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా కాంటాలు పూర్తయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, హమాలీల సమస్య ఉంటే అదనంగా డబ్బులు చెల్లించి కొనుగోలు పూర్తి అయ్యేవిధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి కొనుగోలు వేగవంతం అయ్యే విధంగా చూడాలని మంత్రి సూచించారు.

బుగ్గారం మండల కేంద్రంలో అదనపు ధాన్యం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఎందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గోపులాపూర్ గ్రామంలో రైతులు యూరియా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఖరీఫ్ సీజన్ కల్లా గోపులాపూర్ రైతులకు యూరియా పాయింట్ అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

## పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

## ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 68

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 11,నేషనలిస్ట్ వాయిస్:**

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.




# విజయవాడలో వైభవంగా 'తెలుగు వార్త'5వ వార్షికోత్సవం

## -మంథని జర్నలిస్ట్ జంజర్ల రమేష్‌కు 'బెస్ట్ ఎంప్లాయ్'అవార్డు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 11,నేషనలిస్ట్ వాయిస్**

తెలుగు పత్రికా రంగంలో తనదైన ముద్ర వేస్తూ విజయవంతంగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న 'తెలుగు వార్త' దినపత్రిక వార్షికోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని హనుమంతురాయ గ్రంథాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా పత్రికా రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు గుర్తింపునిస్తూ సంస్థ యాజమాన్యం అవార్డులను ప్రదానం చేసింది.ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ ప్రతినిధి జంజర్ల రమేష్ ను 'బెస్ట్ ఎంప్లాయ్' అవార్డు వరించింది.

### ఘనంగా సన్మాన కార్యక్రమం

ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధులు,వివిధ జిల్లాల జర్నలిస్టులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.పత్రికా విలువలను కాపాడుతూ,నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తున్న జర్నలిస్టుల కృషిని ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యం కొనియాడింది.ఐదేళ్ల ప్రస్థానంలో పత్రిక ఎదుగుదలకు తోడ్పడిన కీలక వ్యక్తులను వేదికపై ఘనంగా సన్మానించారు.

### జంజర్ల రమేష్ కృషికి దక్కిన గుర్తింపు

పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఏక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన జంజర్ల రమేష్ కొంతకాలంగా 'తెలుగు వార్త' పత్రికలో విలేకరిగా సేవలందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో వార్తలను సేకరించడంలో, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుె కళ్లడంలో ఆయన చూపిన చొరవను గుర్తించిన సంస్థ,ఆయనను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసింది .తెలుగు వార్త దినపత్రిక అధినేత జలీల్ చేతుల మీదుగా రమేష్ ఈ అవార్డును అందుకున్నారు.వెల్లువెత్తిన అభినందనలు. మంథని ప్రాంతానికి చెందిన జర్నలిస్టుకు రాష్ట్ర స్థాయి వేదికపై అవార్డు రావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.అవార్డు గ్రహీత జంజర్ల రమేష్‌ను మంథని ప్రాంత సహచర జర్నలిస్టులు, ఏక్లాస్‌పూర్ గ్రామస్తులు, మిత్రులు మరియు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో పత్రికా రంగంలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సామాజిక చైతన్యానికి తన కలం ద్వారా మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, నిరంతరం ప్రజల గొంతుకగా ఉంటూ 'తెలుగు వార్త' పత్రిక పురోభివృద్ధికి శ్రమిస్తానని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు.



# ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యావారోత్సవాలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే, 11,నేషనలిస్ట్ వాయిస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తున్న "తెలంగాణ విద్యా వారోత్సవాలు" ల సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల లో వారోత్సవాలలో భాగంగా తొలి రోజు నిర్వహించిన అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ, విద్య, విజ్ఞానం, సృజనాత్మకత కలయికగా నిర్వహించిన అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కళాశాలలో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు విద్యా వారోత్సవాలకు ఆకర్షణీయ ఆరంభంగా నిలవడమే కాకుండా, నాణ్యమైన విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే జగిత్యాల19వ వార్డు కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవరుచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ కళాశాలల్లో కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలు విద్యార్థులకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రొఫెసర్ ఏ శ్రీనివాస్ సాయి మధుకర్ గోవర్ధన్ సురేందర్ శ్రీనివాస్ రజిత కవిత మహేష్ నరేష్ ప్రమోద్ మరియు విద్యార్థులు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సబ్సిడీ పేరుతో రైతులను మోసం చేసిన నిందితుడు అరెస్ట్

**ఆదిలాబాద్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ మే 11**

ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు 50% సబ్సిడీలో ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు వసూలు బాధితులు నిర్భయంగా పోలీసు యంత్రంగానే సంప్రదించవచ్చు. పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చిన ఉట్నూర్ సిఐ. బాధితుల వద్ద నుండి 12 లక్షల నగదు వసూలు. ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్ ఉట్నూర్ మండలం పరిధిలో సబ్సిడీ పేరుతో రైతులను మోసం చేసిన నిందితుడు కామెర చంద్రమౌళి (34) తండ్రి: నారాయణ, నివాసం: చంద్రవెల్లి, బెల్లంపల్లి అను వ్యక్తిని గత నెల 28వ తారీఖున అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఉట్నూర్ సీఐ మడవి ప్రసాద్ తెలియజేశారు. నిందితుడు తాను మంచిర్యాల లోని ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (చీఫ్రూూ) లో మేనేజర్‌నని చెప్పి, భారత్ కిషన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా వ్యవసాయానికి సంబంధించిన ట్రాక్టర్లు మరియు ఇతర పరికరాలను 50% సబ్సిడీలో ఇప్పిస్తామని నమ్మబలికి ప్రజలను మోసం చేయడం జరిగింది. ఈ క్రమంలో భూపేట గ్రామానికి చెందిన రాజమౌళి (తండ్రి: రాజన్న) వద్ద నుండి ట్రాక్టర్ కోసం రూ.4,00,000/- మరియు డాక్యుమెంట్ చార్జీల పేరుతో రూ.36,000/- వసూలు చేశాడు. గంగన్నపేట్ గ్రామానికి చెందిన బోర్లకుంట రాజన్న వద్ద నుండి ట్రాక్టర్ కోసం రూ.4,25,000/- తీసుకున్నాడు. దంతనపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి రవీందర్ రెడ్డి వద్ద నుండి గడ్డి కట్టల యంత్రం పేరుతో రూ.1,70,000/- వసూలు చేశాడు. అదే గ్రామానికి చెందిన కొమ్ముల సందీప్ రెడ్డి వద్ద నుండి గడ్డి కట్టింగ్ మిషన్ పేరుతో రూ.1,70,000/- తీసుకున్నాడు. వీరందరికీ సబ్సిడీ ప్రక్రియకు కనీసం 100 రోజులు పడుతుందని చెప్పి మోసం చేసినట్లు వెల్లడైంది. ఈరోజు నమ్మదగిన సమాచారం మేరకు గత నెల 28వ తారీఖున ఉట్నూర్ వినాయక చౌక్ వద్ద నిందితుడిని ఎస్ఐ జి. విజయ్, పోలీస్ సిబ్బంది భూపతి, నరేష్, తానాజీ లు పట్టుకున్నారు. ఇట్టి నిందితుడిపై మంచిర్యాల, జగిత్యాల్ మరియు భూపాలపల్లి జిల్లాలలో కూడా వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా, రిమాండ్‌కు తరలించారు. ఇతనిచే బాధింపబడిన మరెవరైనా ఉంటే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని, పోలీసులు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. ప్రజలకు సూచన: ఇలాంటి మోసాలకు గురికాకుండా ప్రభుత్వ పథకాల గురించి అధికారిక వనరుల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలని పోలీసులు సూచించారు.





# వారణాసికి బయలుదేరుదాం హీరోయిన్ ప్రియాంక ఆసక్తిక పోస్ట్

ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైనదే నటి త్రిష ఆసక్తికర పోస్ట్

ఫిల్మ్ స్టార్ త్రిష తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష సోమవారం తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రాయాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాషన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది.


# విజయ్ పై ప్రియాంక వ్యాఖ్యలు వైరల్

గ్లోబల్ స్టార్‌గా ఓ వెలుగు వెలుగుతున్న ప్రియాంక చోప్రా సినీ ప్రయాణం ప్రస్తుత తమల సిఎం, హీరో విజయ్‌తో మొదలైంది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఆయన గురించి గతంలో ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతున్నాయి. 2002లో విడుదలైన తమిజన్ సినిమాతో ప్రియాంక చోప్రా సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఈ చిత్రంలో విజయ్ హీరోగా నటించగా, ప్రియాంక హీరోయిన్‌గా కనిపించారు. అప్పట్లో కొత్తగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రియాంకకు తమిళ భాష కూడా తెలియదట. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నాకు అప్పట్లో తమిళం అస్సలు రాదు. డైలాగులను కాగితంపై రాసుకుని బట్టీ పట్టి చెప్పేదాన్ని. సినిమాల షూటింగ్ ఎలా జరుగుతుంది? సెట్స్‌లో పరిస్థితులు ఎలా ఉంటాయి? అనే విషయాలపై కూడా పెద్దగా అవగాహన లేదు. థియేటర్‌లో సినిమాలు చూడడమే నాకు తెలిసిన అనుభవం అంటూ గుర్తుచేసుకున్నారు. అయితే 'తమిళన్' షూటింగ్ సమయంలో విజయ్‌కు ఉన్న అభిమాన గణాన్ని చూసి తాను పూర్తిగా ఆశ్చర్యపోయానని ప్రియాంక తెలిపారు. షూటింగ్ జరుగుతున్న ప్రదేశాలకు వందలాది అభిమానులు వచ్చేవారని, సెట్స్‌లోకి రావడానికి కూడా పోటీ పడేవారని చెప్పారు. విజయ్ డ్యాన్స్ చేస్తున్నా, డైలాగులు చెబుతున్నా అభిమానులు ఆయననే చూస్తూ ఉండేవారు. ఆ క్రేజ్ చూసి నేను షాక్ అయ్యాను. ప్రజలు విజయ్‌ను దేవుడిలా ఆరాధిస్తున్నారనే భావన నాకు కలిగింది అంటూ ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇక ప్రియాంక చోప్రా తల్లి మధు చోప్రా కూడా గతంలో విజయ్ వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు. షూటింగ్ సమయంలో విజయ్ ప్రియాంకను ఎంతో గౌరవంగా చూసుకునేవారని, కొత్త హీరోయిన్ అయినప్పటికీ ఎంతో సహకరించారని తెలిపారు. మొదట్లో విజయ్‌తో సమానంగా డ్యాన్స్ చేయడం ప్రియాంకకు కాస్త కష్టంగా అనిపించిందని, కానీ ఆమె కఠిన సాధనతో తన ప్రతిభను నిరూపించుకుందని చెప్పారు. అలాగే 'తమిళన్' సినిమా అనుభవమే ప్రియాంకను నటనను పూర్తి స్థాయి కెరీర్‌గా ఎంచుకునేలా ప్రేరేపించిందని వెల్లడించారు. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన 'తమిళన్' సినిమా విడుదలైన తర్వాత మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ప్రియాంక చోప్రాకే కాకుండా దర్శకుడు మజీత్‌కు కూడా తొలి చిత్రం కావడం విశేషం.



# 2027 డిసెంబర్‌కు కల్కి-2 విడుదలకు ప్లాన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, వైవిధ్యభరిత దర్శకుడు నాగ్ అశ్విన్ కలయికలో వచ్చిన కల్కి 2898 ఎడి భారతీయ సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా మరోస్థాయికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ విజువల్ వండర్ ఇప్పుడు రెండో భాగంతో మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుందనే వార్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.మొదటి భాగం ముగింపులో వచ్చిన ట్విస్టులు, ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఎలివేషన్స్, కమల్ హాసన్ ఎంట్రీ ప్రేక్షకుల్లో భారీ ఉత్కంఠను రేకెత్తించాయి. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'కల్కి 2'పైనే ఉంది.తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని 2027 డిసెంబర్ నాటికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. భారీ స్థాయిలో ఉండే విజువల్ ఎఫెక్ట్స్, సీజీఐ పనుల కోసం ఎక్కువ సమయం అవసరమవుతుండటంతో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది.







# విశ్వంభర మూవీ పై భారీ అంచనాలురెండు పార్టులుగా విడుదల అంటూ పుకార్లు

మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరపై మరోసారి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారనే వార్తలు ఇటీవల వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తోంది. చాలా కాలం క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమా, పలు కారణాలతో వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రస్తుతం టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, 'విశ్వంభర'ను కూడా రెండు భాగాలుగా తీసుకురావాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. అయితే ఈ వార్తలపై దర్శకుడు వశిష్ట తాజాగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'రెండు పార్ట్స్‌గా వస్తున్న విశ్వంభర' అంటూ సోషల్ మీడియాలో వచ్చిన ఓ పోస్టుకు స్పందించిన ఆయన.. 'అవునా.. నిజమా?' అంటూ వెటకారంగా రిప్లై ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలయ్యే ఆలోచన లేదనే విషయం స్పష్టమైంది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినప్పటికీ, విడుదల మాత్రం ఇంకా ఆలస్యమవుతోంది. దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో జరుగుతున్న విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ పనులేనని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా మొత్తం విజువల్ ఫాంటసీ ప్రపంచం నేపథ్యంలో తెరకెక్కుతుండటంతో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి స్వయంగా వీఎఫ్ఎక్స్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతి ఫ్రేమ్‌పై జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656